ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 13-03- 2025 సంపుటి: 15 , సంచిక: 343, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆
Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

# విమర్శలు తిప్పి కొట్టాలి

**సభ్యులంతా విధిగా అసెంబ్లీకి రావాలి - ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం సూచనలు**
**ఎమ్మెల్యేలు సోషల్ మీడియాలో యాక్టీవ్ ఉండాలి - సీఎల్పీ సమావేశంలో సీఎం**



**ఆదాయం లేకనే కొన్ని పథకాలకు ప్రయార్టీ ఇస్తలేం**
**కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిండు**
**రాష్ట్రానికి ప్రతి నెలా 22 వేల కోట్లు అవసరం**
**వివిధ మార్గాల ద్వారా 18,000 కోట్ల ఆదాయం**
**ఉద్యోగుల జీత భత్యాలకే 6,500 కోట్లు కావాలె**
**అప్పులకు వడ్డీల కింద రూ. 6,500 కోట్లు**
**ఆర్థిక పరిస్థితి మీ కండ్ల ముందే ఉంది**
**నన్ను దిగిపో దిగిపో అని అంటోంది బీఆర్ఎస్**
**ఐదేండ్ల కోసం ఎన్నుకున్నది మీరే కదా?**

హైదరాబాద్, మార్చి 12 (ప్రజాకలం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు విధిగా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని, ప్రతిపక్షాల విమర్శలను సమర్ధవంతంగా తిప్పి కొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ అసెంబ్లీ ఆవరణలో నిర్వ హించిన సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లా జు డుతూ.. ప్రజాప్రభుత్వం రెండో సారి బడ్జెట్ ప్ర వేశపెట్టబోతోందని గుర్తు చేశారు. 15 నెలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై చర్చిం చుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. ప్రతి పక్షాల విమర్శలను సమ ర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. ఎమ్మెల్యేలు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండాలని సూచించారు. జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతోసమావేశం నిర్వహించనున్నట్టు సీఎం చెప్పారు.

**55 రోజుల్లోనే 11వేల టీచర్ పోస్టులు..**

హైదరాబాద్, మార్చి 12: రవీంద్రభారతిలో జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. 1292 జూనియర్ లెక్చరర్స్, 240 పాలిటెక్నిక్ లెక్చరర్స్ పోస్టులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు సీఎం.

తరువాయి 2వ పేజీలో...



# తెలంగాణకు రైతే గుండెకాయ

**అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

హైదరాబాద్, మార్చి 12 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణకు రైతులు గుండెకాయ వంటి వారని, వారి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. బుధవారం నుంచి తెలంగాణలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ ప్రవేశపెడుతోందన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

**ప్రగతి వైపు రాష్ట్రం పయనం**
**రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**
**ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ రూపకల్పన**
**సామాజిక న్యాయానికి కట్టుబడిన ప్రభుత్వం**
**యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు**
**రాష్ట్ర గీతంగా జననీ జయకేతనం**
**సచివాలంయలో తెలంగాణ తల్లి ఏర్పాటు**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన**
**నిరసనల మధ్య కొనసాగిన గవర్నర్ ప్రసంగం**
**అసెంబ్లీ సమావేశాలు నేటికి వాయిదా**

## పార్టీ ఫిరాయింపులపై సుప్రీం సీరియస్



**25లోగా కౌంటర్ దాఖలకు ఆదేశం**

**అనర్హత పిటిషన్లపై విచారణ జరిపిన ద్విసభ్య ధర్మాసనం**
**బీఆర్ ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలు**
**నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు తెలిపిన సుప్రీంకోర్టు**
**అసెంబ్లీ సెక్రెటరీ, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ**
**తాజా విచారణలో కీలక వ్యాఖ్యలు చేసిన న్యాయమూర్తులు**

హైదరాబాద్, మార్చి 12 (ప్రజాకలం ప్రతినిధి): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. నోటీసులు అందుకున్న వారు ఈ నెల 25వ తేదీలోగా ఎట్టి పరిస్థితుల్లో కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ.. జనవరి 15వ తేదీన బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్‌పై.. పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ)ను దాఖలు చేశారు. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికపూడి గాంధీపై కేటీఆర్ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, అన్ని పిటిషన్లను ఒకే దగ్గర కలిపి సుప్రీం ధర్మాసనం విచారణ చేపడుతోన్న విషయం తెలిసిందే. నోటీసులు అందుకునే వారు.. ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలంటూ ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు నోటీసులు అందాయి. అదేవిధంగా అసెంబ్లీ సెక్రటరీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు, పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో తాజాగా పిటిషన్‌పై మరోసారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

## 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు..

**బీఏసీ సమావేశంలో నిర్ణయం**



హైదరాబాద్, మార్చి 12 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణ అసెంబ్లీ బీఏసీ సమావేశం ముగిసింది. అసెంబ్లీ పనిదినా లపై సమావేశంలో చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయిం చారు. ఈనెల 19న బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపె ట్టనుంది. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది. 19న బడ్జెట్‌ను శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. 21న బడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు.

తరువాయి 2వ పేజీలో...



## మహిళా జర్నలిస్టుకు 14 రోజుల రిమాండ్..

హైదరాబాద్, మార్చి 12 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మహిళా జర్నలిస్ట్ రేవతికి నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రేవతితోపాటు బండి సంధ్యను పోలీసులు చంచల్ గూడ జైలుకు తరలించారు.

తరువాయి 2వ పేజీలో...


## సభలో చావు డప్పు కొట్టకుండా పెళ్లి డిజె వాయించారు

**గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ కామెంట్**
**రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదో ఉద్ధరించిందన్నట్లుగా గవర్నర్ ప్రసంగం**
**ఈ ప్రసంగం గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేతల ప్రెస్‌మీట్‌లా ఉందని**



హైదరాబాద్, మార్చి 12 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణలో ప్రస్తుతం ఉన్న పరిస్థితికి చావు డప్పు కొట్టాలని, కానీ పెళ్లిలో డీజే కొట్టినట్లుగా అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించిన అనంతరం సభ వాయిదా పడింది. అనంతరం మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదో ఉద్ధరించిందన్నట్లుగా గవర్నర్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఈ ప్రసంగం గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేతల ప్రెస్‌మీట్‌లా ఉందని ఎద్దేవా చేశారు.

తరువాయి 2వ పేజీలో...



## పొలిటికల్ మెచూరిటీ లేకనే సీఎం మార్చురీ వ్యాఖ్యలు

**పాలన చేతకాక పరనింద**
**గ్యారంటీల నుంచి దృష్టి మరల్చేందుకే గారడీ మాటలు**
**హామీల అమలులో అట్టర్ ఫ్లాప్**
**సానుభూతి రాజకీయానికి తెర : హరీష్ రావు**

హైదరాబాద్, మార్చి 12 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు మరోకసారి విరుచుకుపడ్డారు. ఉద్యోగ నియామక పత్రాలిచ్చే కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మరోసారి తన ఉన్మాద స్వభావాన్ని ప్రదర్శించారని మండిపడ్డారు. పాలన చేతకాక రేవంత్ 'పరనింద'నే పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలను రాజకీయ విమర్శలకు వాడుకోవడం సీఎం రేవంత్ రెడ్డి దుస్థితికి నిదర్శనమని హరీష్ రావు అన్నారు. రాష్ట్రానికి కేన్సర్ సోకిందంటూ రేవంత్ రెడ్డి ఓ ఉన్మాదిలా మాట్లాడుతున్నాడని.. గ్యారంటీల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి గారడీ మాటలు చెబుతున్నాడని మండిపడ్డారు. హంతకుడు సంతాప సభ పెట్టినట్టు ఉంది రేవంత్ తీరు. తన చేతకాని తనాన్ని రాష్ట్ర ప్రజలకు ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారు. అబద్ధమాడకపోతే పూట గడవదు అనే పద్ధతిలో రేవంత్ వ్యవహారం ఉంది అని సీఎం రేవంత్ పై హరీష్ రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. బిఆర్ఎస్ లక్షా 62 వేల ఉద్యోగాలు ఇస్తే, కాంగ్రెస్ 5 వేల ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకు నియామక పత్రాలు ఇచ్చుకుంటూ ఇంకెంత కాలం డప్పు కొట్టుకుంటావు రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు హరీష్ రావు. "ఏడాదిన్నరగా నువ్వు ఇస్తున్న నియామక పత్రాలు అన్ని కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లే. ఈరోజు కూడా కేసీఆర్ ప్రభుత్వ హయంలో ఇచ్చిన పాలిటెక్నిక్ లెక్చరర్, జూనియర్ లెక్చరర్ నోటిఫికేషన్లకు,

తరువాయి 2వ పేజీలో...

# విమర్శలు తిప్పికొట్టాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు.

తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేద ని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. తెలంగాణ లో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళన కరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచిం చారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌తో ప్రభుత్వ పాఠశాలలు ఎందుకు పోటీ పడట్లేదని ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరించాల్సింది ప్రభుత్వం, ఉపాధ్యాయులే అని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని.. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందన్నారు. ఎక్కడ లోపం ఉందో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు.

**క్రీడల్లో రాణించాలి..** విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్–1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్–2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు.

**అన్నీ అప్పులు.. తప్పులే...**

కొంతమంది స్టేచర్ స్టేచర్ అని మాట్లాడుతున్నారని.. స్టేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్టేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వం గా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే.. దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్ధాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## 11 రోజుల పాటు

# అసెంబ్లీ సమావేశాలు..

మొదటి పేజీ తరువాయి...

**మా విజ్ఞప్తికి ఓకే చెప్పారు: హరీష్**

కనీసం 20 రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. బీఏసీ సమావేశం తర్వాత మీడి యాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంత రం తెలిపామన్నారు. ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామని తెలిపారు. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరామన్నారు. తమ విజ్ఞప్తికి అంగీకారం తెలిపారన్నారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరామని.. వివిధ ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. నదీ జలాల వినియోగంలో విఫలం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఏసీలో చెప్పామన్నారు. ఏపీ నీళ్ళు తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. బిల్లులు చెల్లింపుకు 20 శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించా లని, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరినట్లు చెప్పారు.

ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారుర. కాళేశ్వరం ప్రాజెక్టును కూలిన పిల్లర్‌ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీఏసీలో చెప్పామన్నారు. నిరుద్యోగభృతి, జాబ్ క్యాలెండర్ పై అసెంబ్లీలో చర్చించాలని బీఏసీలో కోరినట్లు హరీష్ రావు వెల్లడించారు.

# మహిళా జర్నలిస్టుకు 14 రోజుల రిమాండ్..

మొదటి పేజీ తరువాయి...

వారిద్దరికీ ఈనెల 26 వరకూ రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. విచారణ సందర్భంగా రేవతి రిమాండ్‌ను రిజక్ట్ చేయాలని ఆమె తరఫు న్యాయవాదులు కోర్టును కోరారు. అయితే ఉద్దేశపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించారని, ఆ వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేశారంటూ న్యాయమూర్తి దృష్టికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ తీసుకెళ్లారు. రేవతిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాదనలు వినిపించారు. పీపీ వాదనలకు ఏకీభవించిన న్యాయస్థానం రేవతితోపాటు బండి సంధ్య రిమాండ్ విధించింది. ఈ మేరకు వారిద్దరినీ జైలుకు తరలించారు.

**అసలేం జరిగిందంటే..**

సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచిన కేసులో సీనియర్ మహిళా జర్నలిస్టు రేవతిని పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో రేవతి ఇంటికి వెళ్లిన 12 మంది పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో రేవతి ఫోన్, ఆమె భర్త, దర్శకుడు చైతన్య దంతులూరి ఫోన్, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఆమెకు చెందిన పల్స్ యూట్యూబ్ ఆఫీస్‌ను సైతం పోలీసులు సీజ్ చేశారు. రైతు బంధు రావట్లేదని ఓ రైతు మాట్లాడిన వీడియోను ప్రసారం చేస్తూ ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నమోదైన కేసులో ఆమెను అరెస్టు చేశారు.

**కేటీఆర్ ఫైర్..**

సీనియర్ మహిళా జర్నలిస్టు రేవతి అరెస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. ఉదయం 5 గంటలకు ఇంటిపై దాడి చేసి జర్నలిస్టును అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఎమర్జెన్సీ తరహా పాలనకు ఈ ఘటనే నిదర్శనమంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. మరో యువ జర్నలిస్టు తన్వి యాదవ్‌ను సైతం అరెస్టు చేయడంపైనా ఆగ్రహించారు. కాంగ్రెస్ సర్కారులో ఓ రైతు తాను ఎదుర్కొంటున్న కష్టాలను చెబితే.. ఆ వీడియోను పోస్టు చేసిన జర్నలిస్టులను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ నిర్బంధ పాలనకు పరాకాష్టని మండిపడ్డారు కేటీఆర్.

ప్రజా పాలనలో మీడియాకు స్వేచ్ఛ అనేదే లేకుండా పోయిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ చెబుతున్న రాజ్యాంగబద్ధ పాలన ఇదేనా? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మీడియా, సోషల్ మీడియా గొంతుకలపై చేస్తున్న దాడులు, అక్రమ కేసులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణకు రైతే గుండెకాయ

మొదటి పేజీ తరువాయి...

తమ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉందని, అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యం, రైతులు, మహిళలు, యువతకు అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గవర్నర్ చేత రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాలు చెప్పిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన మధ్య గవర్నర్ ప్రసంగం కొనసాగిం ది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం అనంతరం అసెంబ్లీని గురువారానికి వాయిదా వేశారు

**ఘనమైన సంస్కృతికి నిలయం..**

ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారని గుర్తు చేశారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామన్నారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు.

**అభివృద్ధి వైపు తెలంగాణ అడుగులు**

అభివృద్ధి, ప్రగతి వైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ అన్నారు. రాష్ట్రానికి రైతులే ఆత్మ వంటి వారు అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని చెప్పారు. దేశంలో అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్టు తెలిపారు. ఇదే తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. 23.35 లక్షల మంది కర్షకులకు ప్రయోజనం కల్పించామని అన్నారు. ఎకరానికి రూ.12 వేల చొప్పున వారికి అందిస్తున్నామన్నారు. రైతు నేస్తం అమలు చేస్తున్నామన్నారు. సన్నాలు పండించే వరి పంటకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని వెల్లడించారు. అన్నదాతల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామన్నారు. పాడి రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నామని,

**మహిళలకు ఆర్థిక స్వావలంబన**

మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం గేమ్ ఛేంజర్‌గా మారిందని గవర్నర్ అన్నారు. ఆర్టీసీకి ఆరు వందల బస్సులు అద్దెకు ఇచ్చే విధంగా మహిళలను ప్రభుత్వం ప్రోత్సహించిందన్నారు. పేదలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తన ప్రసంగంలో పేర్కొన్నారు. రుణమాఫీ కోసం ఏకంగా రూ. 25 వేల కోట్లు ఖర్చు చేశామని, రూ. 500కే గ్యాస్ అందజేస్తున్నట్లు తెలిపారు.

**యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు**

యువత ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు గవర్నర్ తెలిపారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిందని వివరించారు. శ్రీశైలం %-% సాగర్ హైవే మధ్యలో ఉన్న ప్రాంతాన్ని దీనికి కేటాయించామన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని, మెట్రో రైలు సౌకర్యం కూడా రాబోతుందని తెలిపారు. విద్యా రంగాన్ని కీలక బాధ్యతగా తీసుకుని ముందుకు సాగుతోందన్నారు.

**సామాజిక న్యాయానికి కట్టుబడిన ప్రభుత్వం**

రాష్ట్రంలో సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ అన్నారు. బీసీల రిజర్వేషన్ల కోసం కుల గణనను నిర్వహించామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై నివేదికకు కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని, దీని ఆధారంగా ఉద్యోగాల భర్తీ విషయంలో పారదర్శకతను పాటిస్తున్నామన్నారు. ఇందుకోసం టీజీపీఎస్సీని బలోపేతం చేశామని తన ప్రసంగంలో గవర్నర్ వివరించారు.

# పొలిటికల్ మెచూరిటీ లేకనే సీఎం మార్చురీ వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి...

పెట్టిన పరీక్షలకు నియాక పత్రాలు ఇచ్చినవు. కేసీఆర్ హయంలో మొదలై చివరి దశకు వచ్చిన ఉద్యోగ నియామకాల ప్రక్రియను పూర్తి చేసి గొప్పలు చెప్పుకుంటున్నావు. తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షా 62 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది వాస్తవం. ఏడాదిన్నర కాలంలో నోటిఫికేషన్ల ద్వారా రేవంత్ రెడ్డి ఇచ్చిన ఉద్యోగాలు 5, 6 వేలు మించ లేదనేది వాస్తవం. 95% ఉద్యోగాలు స్థానిక యువతకు దక్కేలా కేసీఆర్ రాష్ట్రపతి ఉత్తర్వులు సాధించారు. ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, హామీల అమలులో అట్టర్ ఫ్లాప్ అయ్యింది. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు బోగస్ అయ్యింది. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ అయింది. నిరుద్యోగ భృతి తీవ్ర నిరాశను మిగిల్చింది. రేవంత్ లాంటి కుసంస్కారి కేసీఆర్ పై చిల్లర విషయాలు చెబితే నమ్మడానికి ఉద్యోగాలు పొందిన వారు అమాయకులు కారు.. 55 వేల ఉద్యోగాలిచ్చామని చెప్పిన అబద్ధాన్నే ప్రతి చోటా చెబుతూ రేవంత్ తుపాకీ రాముడిని మించిపోయారు.

సీఎంగా వచ్చిన అవకాశాన్ని రాష్ట్రం బాగు కోసం వాడక తన పదవి ఉంటుందో ఊడుతుందోనని అభద్రతా భావంతో మాట్లాడుతున్నారు. తన పార్టీలోని అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతూ బీఆర్ఎస్ పై నెపం నెట్టి సానుభూతి రాజకీయానికి తెర లేపుతున్నారు. ప్రతిపక్షనేతలు ప్రజల పక్షాన పోరాడుతుంటే వాళ్ళ మరణాన్ని కోరుకుంటున్న నీచ బుద్ధి రేవంత్ రెడ్డి ది. పొలిటికల్ మెచూరిటీ లేకనే సీఎం మార్చురీ వ్యాఖ్యలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి నిజాన్ని నమ్ముకోలేదు నిందలనే నమ్ముకున్నాడు. కష్టాన్ని నమ్ముకోలేదు.. కుతంత్రాలనే నమ్ముకున్నాడు. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి తాను ఉన్నది సీఎం పదవిలో అన్న విషయాన్ని గుర్తు తెచ్చుకుని చిల్లర వేషాలు మానితే మంచిది అని" అన్నారు హరీష్ రావు.

## సభలో చావు డప్పు కొట్టకుండా

# పెళ్లి డిజె వాయించారు

మొదటి పేజీ తరువాయి...

ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఫ్లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్ధాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉంది' కేటీఆర్ తెలిపారు.

**గవర్నర్ స్థాయిని ప్రభుత్వం దిగజార్చింది..**

'రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

**గవర్నర్‌కే అవమానం..**

'పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్ధాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి.పంట ఎండిపోయి రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చు' అంటూ కేటీఆర్ విమర్శించారు.


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడవబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు: 9010972526

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, మార్చి 13, 2025




## కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచుల అరెస్టు




జూలపల్లి,మార్చి 12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం పిలుపు మేరకు, పెండింగ్ బిల్లుల మంజూరు కోసం అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించిన జూలపల్లి మండల సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించింది. ఈ చర్యను బీజేవైఎం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కంకణాల జ్యోతిబసు తీవ్రంగా ఖండించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అసెంబ్లీలో ఈ అంశంపై మాట్లాడి,సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ అభివృద్ధి కోసం అప్పులు చేసి,ప్రజలకు సౌకర్యాలు కల్పించిన సర్పంచులు,బిల్లులు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని జ్యోతిబసు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని వెంటనే అరికట్టి,సర్పంచుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## "సామాజిక సేవ మనందరి కనీస బాధ్యత"

### -యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

### నిజామాబాద్ రీజనల్ హెడ్ అరుణ సవిత



జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చి 12 ప్రజా కలం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సామాజిక బాధ్యతలో భాగంగా జగిత్యాల లోని వివిధ మహిళా మరియు ఎస్సీ హాస్టళ్లకు 5 శుద్ధ జల తాగునీటి ఫిల్టర్స్ (వాటర్ డిస్పెన్సర్లు) అందజేసింది. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారి శ్రీమతి అరుణ సవిత హాజరై, వాటర్ డిస్పెన్సర్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని అధిగమించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే సమాజంలోని పౌరులు వ్యక్తిగత అభివృద్ధే కాదు సామాజిక సేవలో మన వంతు కర్తవ్యం నిర్వహించినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యం అవుతుందని తద్వారా మన జీవితానికి ఒక సార్థకత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి శ్రీ రాజ్ కుమార్, ఎల్‌డీఎం రాం కుమార్, యూబీఐ వివిధ శాఖల మేనేజర్లు మరియు ఎఫ్‌ఎల్సీ కౌన్సిలర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. యూనియన్ బ్యాంక్ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. బ్యాంక్ సామాజిక బాధ్యతలో భాగంగా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు తెలిపారు.

## ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

### - జిల్లా వ్యవసాయ అధికారిని అఫ్జల్ బేగం



రుద్రంగి, మార్చి 12, (ప్రజాకలం ప్రతినిధి) రైతులు ఆరుతడి పంచలపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో ఆమే పర్యటించి రైతులకు పలు సూచనలు చేసారు. అఫ్జల్ బేగం మాట్లాడుతూ.. యాసంగి కాలంలో ముందస్తుగా రైతులు పంటను నాటుకున్నట్లైతే వరిలో ఆఖరి దశ నీటి ఎద్దడి నుండి కాపాడుకొని అధిక లాభాలు పొందవచ్చని, అదే విధంగా మానాల గ్రామంలో సందర్శిస్తూ యసంగిలో ఆరుతడి పంటలు పండిస్తూ అధిక లాభాలు గడిస్తునటువంటి రైతు జక్కు మహేష్ ను చూపుతూ ఇతర రైతులు కూడా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేసుకొని తక్కువ నీటితో ఎక్కువ ఎకరాలు సాగు చేయవచ్చని సూచించారు. ఆరుతడి పంటలలో డ్రిప్ మరియు స్ప్రింక్లర్స్ ని ఉపయోగించడం ద్వారా నీటి వృధాను తగ్గించి తక్కువ నీటితో అధిక లాభాలు పొందవచ్చని, రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ దుర్గరాజు, మండల వ్యవసాయ అధికారిణి ప్రియదర్శిని, ఏఈఓ జ్యోతి మరియు వెంకటేష్, రైతులు కొల రాజిరెడ్డి, గడ్డం నర్సారెడ్డి, చంద రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## బాలల కథల పుస్తకం లిటిల్స్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మార్చి12:(ప్రజాకలం ప్రతినిధి) కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ గా పని



చేస్తున్న పుల్లూరు జగదీశ్వర రావు రచించిన బాలల కథల పుస్తకం లిటిల్స్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఆవిష్కరించారు. 24 కథల బాలల పుస్తకం తెలుగు ఆంగ్ల భాషలలో అందుబాటులో ఉందని,సైన్స్ ను అందరికీ ముఖ్యంగా విద్యార్థులకు తెలిసే లా చక్కగా చిన్న చిన్న కథలు చెప్పడం జరిగిందని, ఈ పుస్తకాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల గ్రంథాలయాలకు కానుకగా అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి శ్రీనివాస్,కాల్వ శ్రీరాంపూర్ నాయబ్ తహసిల్దార్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబుపై బీఆర్ఎస్ ఆరోపణలు నిరాధారం

పెద్దపల్లి,మార్చి12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)


రామగిరి మండలంలోని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబుని ఉద్దేశించి చేసిన అర్థం లేని ఆరోపణలను మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించారు. రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీపాద భవన్ ఐఎన్టియుసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శ్రీధర్ బాబు గెలిచిన వెంటనే ఈ ప్రాంతంలో ఇసుక రవాణాను ఆపాలని ప్రయత్నించగా,అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇసుక క్వారీల లీజు ఓనర్లు,కాంట్రాక్టర్లు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఆ స్టే తీసుకురావడంలో అప్పటి టిఆర్ఎస్ అధికార పార్టీ నాయకుల ప్రమేయం ఉందా లేదా అని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇసుక పాలసీల వల్ల ఈ ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని,ఎంతో మందికాళ్లు చేతులు పోయి మంచానికే పరిమితం అయ్యారని ఆరోపించారు. శ్రీధర్ బాబు అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని, ఓవర్ లోడ్ ఇసుక వల్ల రోడ్లు డ్యామేజ్ కాకుండా చూడాలని ప్రయత్నించారని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు పై విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని, గత ప్రభుత్వంలో జరిగిన దోపిడీని అరికట్టి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేసి వదిలిపెట్టి పోయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చే లిక్కర్ పాలసీని ఆరు నెలల ముందు టెండర్లకు పిలిచి వచ్చిన ఆదాయాన్ని మింగిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం కోసం



కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డెక్కి పోరాడితే, టిఆర్ఎస్ ప్రభుత్వం కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లో పెట్టిందని ఆరోపించారు. కావాలంటే నిజానిజాల కోసం ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇసుక లారీల వల్ల చనిపోయిన కుటుంబాల వద్దకు వెళ్లి మాట్లాడడానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. రాజకీయాలు చేయవద్దని, అవసరమైతే ఆ కుటుంబాలకు న్యాయం కోసం మాట్లాడాలని హితవు పలికారు. ఆ కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ,శ్రీధర్ బాబు తరపున తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదాలు జరగకుండా లారీ యజమానులతో మాట్లాడి,లారీల వేగం తగ్గించాలని అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అక్రమాలు జరిగినట్టు అనిపిస్తే అడ్డుకోవచ్చని,లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రజలు చీదరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు,మంథని అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్,తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్,కోరుకొప్పుల నీరజా తులసిరామ్ గౌడ్,మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎల్లే శశిరేఖ రామూర్తి,మైదం భారతి వరప్రసాద్ గంట వెంకటరమణారెడ్డి,మాజీ ఎంపీటీసీ తీగల సమ్మయ్య,రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్,బీసీ సెల్ మండల అధ్యక్షులు బండారి సదానందం,మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ దేవరామస్వామి,బంకు మల్లేష్,పొన్నం సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ఆర్ఎస్ పై జిల్లా విద్య అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా

## సమీక్షించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చి 12 ప్రజాకలం బుధవారం రోజున జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తన ఛాంబర్ లో అన్ని మండలాల ఎంపిఓ, మున్సిపల్ కమిషనర్ జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి టీ పి ఓ. మరియు రాబో యే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులతో జిల్లా కోఆర్డినేటర్స్ అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. అన్ని మండలాల వారీగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ పరిధిలో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను ఒక్కో వార్డులో మూడు దరఖాస్తులను చొప్పున ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రుసుము చెల్లింపు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్క పంచాయతీ లో ప్రతి రోజు 50 దరఖాస్తులు ఎల్ ఆర్ ఎస్ రుసుము చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ ఓ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పదవ తరగతి 2024-25 విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వర్చ్యువల్ (జూమ్) సమావేశం ద్వారా విద్యార్థులతో దిశా నిర్దేశం చేశారు. 2024-25 విద్య సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులతో వర్చ్యువల్ (జూమ్) మీటింగ్లో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి భయాందోళన చెందకుండా పదవ తరగతి పరీక్షలను పూర్తి సన్నద్ధ తతో ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ పరీక్షలు రాయాలని, మంచి ఫలితాలను సాధించాలని వారికి సలహాలను సూచనలను ఇవ్వడం జరిగింది. విద్యార్థులందరూ కలెక్టర్ గారు సూచించిన 'పంచసూత్రాలను' పాటించి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ,డిపిఓ మధన్ మోహన్, జిల్లా విద్యా అధికారి, రాము, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల కృతజ్ఞత సమావేశం..




గోదావరిఖని, మార్చి 12: (ప్రజా కలం ప్రతినిధి)

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సుప్రభాత్ టౌన్ షిప్ లో బుధవారం సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కృతజ్ఞత సమావేశం కు ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య అధ్యక్షత న వహించారు. ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నుంచి హైదరాబాద్ లో నివసిస్తున్న సింగరేణి రిటైర్డ్ కార్మికులకు నెల వారి మందులు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని యాజమాన్యంకు, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులకు పలు మార్లు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఇందుకు ఈ నెల ఏడవ తేదీన హైదరాబాద్ లోసింగరేణి భవన్ నందు యాజమాన్యం తో జరిగిన స్థాయి,నిర్మాణత్మక సమావేశంలో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవాధ్యక్షులు సీపీఐ శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు,అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పై అంశం చర్చించినారు. ఇందుకు సింగరేణి యాజమాన్యం సమ్మతించి హైదరాబాద్ లోనే మందులు ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని, అదే విధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తామని హామీ ఇచ్చింది,ప్రస్తుతం సింగరేణి ఏరియా హాస్పిటల్ లో చికిత్స చేసుకున్న వారికి మెడికల్ కార్డు నగదు నిల్వ నుంచి 40% కోత విధిస్తున్నారు. ఈ విధానం రద్దుకు అంగీకారం కుదిరిందని ఏఐటీయూసీ నాయకులు చెప్పడం జరిగింది. ఇందుకు సమ్మతించిన సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం కు, ఏఐటీయూసీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. వెంటనే హైద్రాబాద్ నగరం లో ఉచిత మందులు, హాస్పిటల్ నిర్మాణం కొరకు ఉత్తర్వులు జారీ చేసి త్వరితగతిన అమలు పరచాలని విన్నవించుకున్నారు. ఈ క్రింది సమస్యలను కూడా పరిష్కరించాలని తీర్మానం చేయడం జరిగింది. అతి తక్కువ పెన్షన్ పొందుతున్న సింగరేణి విశ్రాంత కార్మికులకు తెల్ల రేషన్ కార్డుల మంజూరు కొరకై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపాలి. సింగరేణి ప్రాంతాల్లో నివసిస్తున్న విశ్రాంత కార్మికులను ఖాళీగా ఉన్న క్వార్టర్స్ లో నివసించేందుకు అనుమతి ఇవ్వాలనీ, హైదరాబాద్ లో నివసిస్తున్న విశ్రాంత కార్మికులకు ఆఫీస్ నిర్మించాలనీ, సింగరేణి విశ్రాంత కార్మికులకు స్వంత ఇంటి నిర్మాణం కొరకు 200 గజాల స్థలం కేటాయించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, సంయుక్త కార్యదర్శి గీస కనకయ్య, ఎస్.లక్ష్మీ నారాయణ, కొట్టే మల్లయ్య, ఎం.రాజ నర్సు,చుక్కలనర్సయ్య, ప్రతాప్ సింగ్, సర్జిత్‌సింగ్, బాల్ రెడ్డి, రఫిక్,రాచకట్ల పోశం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సేవలు మీ అరచేతిలో..

### - టీజీఎన్‌పీడీసీఎల్ యాప్ వినియోగదారులకు 20 సౌకర్యాలు

### - సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.మాధవరావు



పెద్దపల్లి,మార్చి12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన మరియు నాణ్యమైన సేవలను అందించడానికి, సాంకేతికంగా మెరుగు పరచబడిన తెలంగాణ రాష్ట్ర ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ యాప్‌ను ప్రారంభించినట్లు పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.మాధవరావు తెలిపారు. వినియోగదారుల సౌలభ్యం కోసం 20 ఫీచర్లతో కూడిన ఈ యాప్ సేవలను అందిస్తోంది తెలిపారు. **ముఖ్య ప్రయోజనాలు..** ఫిర్యాదుల నమోదు,స్థితి తెలుసుకోవడం,తిరిగి తెరవడం. స్వీయ మీటర్ రీడింగ్,ఆన్‌లైన్ బిల్లు చెల్లింపు,బిల్లు చరిత్ర,కొత్త సర్వీసు స్థితి,ఆధార్-మొబైల్ లింక్,బిల్లు కాలిక్యులేటర్ కొత్త కనెక్షన్, పేరు-లోడ్ మార్పు,టారిఫ్ వివరాలు విద్యుత్ పొదుపు,భద్రతా చిట్కాలు,ఫీడ్‌బ్యాక్ అధికారి వివరాలు,24/7 టోల్-ఫ్రీ నంబర్లు (18004250028, 1912) ద్వారా సహాయం పొందవచ్చని,వినియోగదారులు టీజీ ఎన్‌పీడీసీఎల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఈ సేవలను ఉపయోగించాలని,సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.మాధవరావు కోరారు.

## కేజీబీవీ విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

సుల్తానాబాద్,మార్చి12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మండలం గర్రెపల్లిలోని కేజీబీవీ. ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు యువ సంకల్ప



ఫౌండేషన్ ఉచితంగా పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్యాల సంతోష్ రావు దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలని,భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని అన్నారు. గతంలో మహిళలు చదువుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడేవారని, కానీ నేడు పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వాలు కూడా మహిళలను ప్రోత్సహించడానికి అనేక పథకాలు ప్రవేశపెట్టాయని, రిజర్వేషన్లలో కూడా మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నారని రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థినులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న చాలామంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారేనని,ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారిని తక్కువ అంచనా వేయకూడదని,వారిలో ఎంతో నైపుణ్యం దాగి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులు ఆరేపల్లి సర్వేష్,ఎలగందుల మల్లేశం, ఉపాధ్యాయులు లక్ష్మి,కవిత,సునీత,విద్యార్థులు పాల్గొన్నారు.

### అడవి పందుల గుంపు వచ్చి బైకు కు

## తగలడంతో వ్యక్తి అక్కడికి అక్కడే మృతి

### - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై ఆర్ ఉమాసాగర్

ఎండపల్లి, మార్చి 12 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మృతుడు



సంగ శ్రీనివాస్ తండ్రి లింగయ్య వయస్సు 46 సంవత్సరాలు కులం పెరుక అను అతడు గత 26 సంవత్సరాల క్రితం ముత్తునుర్ నుండి కొండాపూర్ కు ఇల్లరికం వచ్చినాడు ప్రతి రోజు లాగే తేదీ 11.03.2025 మంగళవారం రోజున సాయంత్రం 5:30 గంటలకు ఇంటి నుండి గ్రామశివారు లో ఉన్న పొలానికి కెనాల్ ద్వారా నీళ్లు పెట్టుటకు తన యొక్క AP15BJ5301 నెంబర్ గల హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ బైక్ పై వెళ్ళినాడు తిరిగి రాత్రి అందదా 09:30 గంటలకు ఇంటికి వస్తుండగా మార్గమధ్య లో కొండాపూర్ గ్రామశివారు లో తొండం ఏరియా లో రోడ్డు పై బైక్ కు అడవి పందుల గుంపు వచ్చి తాగుల గా ప్రమాదావాషత్తు మృతుడు రోడ్డు పై బోర్ల బొక్కల కింద పడగా తలకు ఇతర చోట్ల రక్త గాయాలు అయ్యి ముక్కులో నుండి చెవుల్లో నుండి రక్తం కారి అక్కడికక్కడే చనిపోయినాడు అని మృతుని కొడుకు సంగ విష్ణువర్ధన్ ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేసేంతవరకు ఫలితాలు నిలిపి వేయాలి

రుద్రంగి, మార్చి 12, (ప్రజాకలం ప్రతినిధి)

ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేసేంతవరకు గ్రూప్ 1,గ్రూప్ 2,గ్రూప్ 3లతో పాటు ఇచ్చిన ఫలితాలు ఇవ్వబోయే ఫలితాలను నిలుపుదల చేయాలని




డిమాండ్ చేస్తు ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల తాహాసీల్దార్ కార్యలయం ముందు ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు తర్రే లింగం, సింగరపు బాబు, దయ్యాలా రమేష్, ప్రధాన కార్యదర్శి సిద్దపెల్లి మురళి నాయకులు వద్లూరి పరిసయ్య, దయ్యాలా పెద్దులు, బొడ్డు మల్లయ్య, కట్కూరి దాసు, దాసరి గంగరాజాం, ఒద్యారపు రమేష్, దయ్యాల ప్రసాద్, రోమాల గంగారెడ్డి, రాగుట్ల తిరుపతి, చిట్టిపాక మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాకలం

గురువారం, మార్చి 13, 2025


# ఇంట గెలిచే ప్రయత్నంలో రాహుల్

"నాతో వచ్చేదెవరు.. యుద్ధం చేసేదెవరు?" అంటూ బాహుబలి సినిమాలో ఓటమి నైరాశ్యంలో ఉన్న సైన్యానికి ధైర్యం చెప్పి కార్యోన్ముఖులను చేసిన సైన్యాధ్యక్షుడి డైలాగ్ అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరిస్థితి అలాగే ఉంది. ఓవైపు ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ ముప్పేట దాడి చేస్తోంది. కాంగ్రెస్ చేతిలో ఉన్న ఒక్కొక్క రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటూ ముందుకెళ్తోంది. వరుసపెట్టి ఎన్నికల్లో గెలుపొందుతూ దూసుకెళ్తోంది. చాణక్యుడి రాజనీతితో పాటు అన్ని రకాల యుద్ధతంత్రాలను అమలు చేస్తూ గెలుపే పరమావధిగా ఆ పార్టీలో ప్రతి ఒక్కరూ కలసికట్టుగా శ్రమిస్తున్నారు. కానీ అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి కాంగ్రెస్‌లో నెలకొంది. నేతలకు స్వార్థ ప్రయోజనాలు, పదవులు, తమ గెలుపు తప్ప పార్టీ గెలుపు ముఖ్యం కాదు. కొందరైతే ఉండేది ఇక్కడ (కాంగ్రెస్‌లో), పనిచేసేది మరో పార్టీ కోసం అన్నట్టుగా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీలు ఇచ్చే తాయిలాలకు లొంగిపోయి సొంత పార్టీ ప్రయోజనాలను తాకట్టు పెట్టేస్తున్నారు. ఈ విషయం గ్రహించిన రాహుల్ గాంధీ.. పార్టీని సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం చేపట్టిన రెండ్రోజుల కసరత్తులో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.కాంగ్రెస్ పార్టీలో నెలకున్న పరిస్థితులపై అవగాహన పెంచుకున్న రాహుల్ గాంధీ గుజరాత్ పర్యటనలో కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడారు. కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్న నేతలు, కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. "గుజరాత్‌లో మా పార్టీలో రెండు రకాల కార్యకర్తలు ఉన్నారు. మొదటి రకం నిజాయితీగా పార్టీ కోసం శ్రమిస్తూ ప్రజలతో మమేకమై ఉన్నారు. రెండో రకం ప్రజలకు దూరంగా బీజేపీకి దగ్గరగా ఉన్నారు. ఆ పార్టీకి బీ-టీమ్‌గా పనిచేస్తున్నారు" అంటూ ఫైర్ అయ్యారు. గుజరాత్‌లో మూడు దశాబ్దాలుగా అధికారం అందుకోలేకపోవడానికి ఈ కోవర్టులే కారణమంటూ నిందించారు. అలాంటి వారు 10 మంది నుంచి 40 మంది వరకు ఉన్నా సరే.. వాళ్లందరినీ పార్టీ నుంచి తొలగించి ఒక సందేశం పంపాలి అని రాహుల్ వ్యాఖ్యానించారు.రాజకీయాలు, చరిత్ర కాలంలో యుద్ధాలు ఒకటే. ప్రేమలో, యుద్ధంలో ఏదైనా సమంజసమే అని దానర్థం. గెలుపు కోసం బీజేపీ వంటి కొన్ని పార్టీలు అన్ని రకాల వ్యూహాలు, యుద్ధ తంత్రాలను అమలు చేస్తుంటాయి. ఆ క్రమంలో ప్రత్యర్థులను తమవైపు తిప్పుకోవడం ఒక వ్యూహం. అలాంటి వ్యూహాలకు సులభంగా చిక్కేది ఎవరంటే.. దేశంలోని కాంగ్రెస్ పార్టీ నేతలే. ఈ పరిస్థితి కేవలం గుజరాత్ వంటి రాష్ట్రానికే పరిమితం కాలేదు. తెలంగాణలోనూ కొందరు నేతలు భారత రాష్ట్ర సమితి కు కోవర్టులుగా పనిచేశారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వెతికితే కోవర్టులు చాలా మంది కనిపిస్తారు. పార్టీ గెలిచే అవకాశం లేదన్న నిరాశ, నిస్పృహలు ఆవహించినప్పుడు ఈ తరహా పరిస్థితి ఎక్కువగా తలెత్తుతుంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయాలు విపరీతమైన ఖర్చుతో కూడుకున్నాయి. తాను గెలిచినా పార్టీ ఓడితే.. ఎన్నికల్లో పెట్టిన ఖర్చు తిరిగి రాబట్టుకొనే అవకాశం ఉండదు. ఇలాంటప్పుడు అధికారంలోకి ఉన్నవారితో చేతులు కలిపితే కనీసం పెట్టుబడి వెనక్కి వస్తుంది అన్నది కొందరి ఆలోచన. కొందరైతే ఇదంతా ఎందుకని.. ఏకంగా గెలుపొందిన తర్వాత పార్టీ ఫిరాయించి మరీ అధికార పక్షంలో చేరిపోతున్నారు. ఎలాగూ స్పీకర్ అధికారపక్షం నుంచే ఉంటారు కాబట్టి పదవీకాలం పూర్తయ్యేవరకు తమ అనర్హత వేటు వంటి చర్యలు ఉండవన్న భరోసా వారికి ఎలాగూ ఉంటుంది. కాంగ్రెస్ నుంచి ఫిరాయించిన స్థాయిలో బీజేపీ వంటి సైద్ధాంతికంగా బలంగా ఉన్న పార్టీల నుంచి జరగవు. అంటే కాంగ్రెస్ పార్టీలో తమ నేతలను కట్టిపడేసే సైద్ధాంతిక బలం కూడా లేదని అర్థమవుతోంది.కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ అన్న మాట తరచుగా వినిపిస్తూ ఉంటుంది. నిజమే. అది ఏ స్థాయిలో అంటే.. నేతలు పార్టీకి నష్టం కలిగినా ఫర్వాలేదు అన్న స్థాయిలో కుమ్మలాడుకునే స్థాయిలో అక్కడ ప్రజాస్వామ్యం ఉంటుంది. పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ సవాళ్లు, విమర్శలు లేవనెత్తినా సరే అక్కడ చెల్లుబాటవుతుంది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర మరియు ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో జరిగిన అనేక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత పార్టీలో జాతీయస్థాయిలో అంతర్గత కలహాలు, గందరగోళంతో పోరాడుతోందని స్పష్టంగా తెలుస్తుంది. శశి థరూర్ నుంచి ముంతాజ్ అహ్మద్ వరకు చాలా మంది సీనియర్ పార్టీ నాయకులు పార్టీలో తమ పాత్రలతో సంతోషంగా లేరని బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.పార్టీ నాయకులు మాత్రమే కాదు, ఇండియా కూటమి సభ్యులు కూడా రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ముందు ఇంట నెగ్గి, రచ్చ గెలవాలని.. ఆ క్రమంలో పార్టీలో ప్రక్షాళన చేపట్టి తనవెంట వచ్చే వారిని మాత్రమే ముందుకు తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు. తన నాయకత్వంపై సందేహాలు వ్యక్తం చేస్తున్న నేతలను వదిలించుకునేందుకు ఎత్తుగడలు వేస్తున్నారు. అందులో భాగమే తాజా హెచ్చరికలని రాజకీయ పండితులు భావిస్తున్నారు.

## ప్రమాదవశాత్తు బావి దరి కూలడంతో బావిలో పడి వ్యక్తి మృతి



గొల్లపెల్లి మార్చి 12ప్రజాకలం ప్రతినిధి గొల్లపెల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన బండారి లక్ష్మణ్ తండ్రి రాజయ్య వయస్సు 46 అను అతను వ్యవసాయం చేసుకుంటూ ఉపాధి నిమిత్తం కువైట్ దేశం వెళుతుంటాడు. బుదవారం ఉదయం అందాదా 06 గంటల సమయంలో తన వరి పొలానికి నీరు పెట్టేందుకు వెళ్ళాడు. బావి వద్దకు వెళ్లి మోటార్ స్విచ్ ఆన్ చేయగా మోటార్ నుండి నీరు రాకపోయేసరికి, మోటర్ పైపులు నీళ్లు పోయడానికి చీరతో కట్టిన బకెట్ ను బావి ఒడ్డున ఉండి బావిలోకి వేయగా భావి దరి కూలి ప్రమాదవశాస్తూ కాలుజారి బావిలో పడి మరణించాడు. మృతుని భార్య బండారు గంగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపెల్లి ఎస్సై చిర్రా సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# ప్రతి దివ్యాంగుడికి యూడిఐడి నెంబర్ జనరేట్ చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- సదరం క్యాంపులు సజావుగా జరుగుటకు మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**- నిర్ణీత గడువులోగా దుస్తులు నాణ్యంగా కుట్టాలి**

**- యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ,స్కూల్ యూనిఫాం పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి,మార్చి12:(ప్రజాకలం ప్రతినిధి)ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరెట్ చేయాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ,స్కూల్ యూనిఫాం పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,దివ్యాంగులకు యు.డి.ఐ.డి కార్డుల జారీ కోసం సదరన్ క్యాంపు లను పరిమితమైన స్లాట్ లతో ఏర్పాటు చేసుకోవాలని,సదరం క్యాంపుల నిర్వహణ సమయంలో అవసరమైన పరికరాలు వైద్యులు అందుబాటులో ఉండాలని,దివ్యాంగులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిసేబులిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని,ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటి పై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు.ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు,పరికరాలు ఉండేలా చూడాలని,క్యాంపు తేదీ రోజు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వసతులు కల్పించాలని అన్నారు.ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని,దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నవెూదు చేయాలని అన్నారు.దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు.గుడ్డి వారు, లో విజన్,కుష్టి వ్యాధి గ్రస్తులు,వినికిడి సమస్య గలవారు,అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు.నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరెట్ చేయాలని అన్నారు.పాఠశాలలో విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల పనుల కోసం మహిళా సంఘాలలో గల నైపుణ్యం కలిగిన టైలర్లను గుర్తించాలని, పిల్లలకు నాణ్యమైన స్కూల్ యూనిఫాం అందించాలని అన్నారు.ఏక రూప దుస్తుల కట్టింగ్ కోసం బల్క్ కటింగ్ మిషన్,బటన్ కాజా మెషిన్ ఏర్పాటు చేసుకోవాలని, మండలంలో రెండు మూడు ప్రదేశాలలో స్టిచ్చింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఏక రూప దుస్తుల కుట్టు పనులు వేగవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని,జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,అడిషనల్ డి ఆర్ డి ఓ రవి కుమార్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మంథని ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి

**- ఇసుక లారీల ప్రమాదాలకు మంత్రే బాధ్యత వహించాలి**

**- 15 నెలలుగా నిర్లక్ష్యం మూలంగానే 35 మంది బలి**

**- మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





పెద్దపల్లి మార్చి12:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)ఇసుక లారీల ద్వారా ప్రమాదాలకు కారకుడైన మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌పై కేసు నమోదు చేసి పోలీసులు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు.రామగిరి మండలంలోని కల్వచర్లలో ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందిన దొంతుల శ్రీవాణి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.తాను గెలిచిన తర్వాత రెండు రోజుల్లోనే ఇసుక రవాణాను బంద్ చేయిస్తా అని ప్రగల్భాలు పలికిన మంత్రి పదిహేను నెలలైనా ఎందుకు పట్టించుకోవడం లేదో మంథని ప్రజలు ఆలోచన చేయాలన్నారు.రెండు రోజుల్లోనే ఇసుక బంద్ చేయిస్తా అని 24 గంటల రవాణాకు తెరలేపి 15 నెలలుగా ఇసుక రవాణా ఆపడంలో మంత్రి నిర్లక్ష్యం మూలంగానే సుమారు 35 మంది బలయ్యారని అందుకు కారణమైన ప్రభుత్వ బాధ్యునిగా దుద్దిల్ల శ్రీధర్‌పై 106 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.తాము అధికారంలో ఉండగా ప్రమాదాలు జరిగితే గగ్గోలు పెట్టిన మంత్రికి రక్తపు మరకలు అంటవద్దని ఇప్పుడు పోలీసులు ఏకంగా ప్రమాద స్థలాన్ని నీళ్లు పోసి కడిగేస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు.తాము ప్రమాదం జరిగిన సమయంలో బాధితులకు అండగా నిలిచి రూ.30 లక్షల వరకు నష్టపరిహారం ఇప్పించామని ఇప్పుడు మంత్రిగా ఉన్న దుద్దిల్ల శ్రీధర్ మృతుల కుటుంబాల పట్ల అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని మానుకుని రూ. 50 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవిందర్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కాపురవేన భాస్కర్,శేఖర్,నాయకులు ఆసం తిరుపతి,మల్యాల మోహన్,సైండ్ల సత్యం,రేండ్ల అశోక్, స్వామి,రాము,పోశం తదితరులు పాల్గొన్నారు.

# మృతికి కారణమైన డ్రైవర్ పై కేసు




మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 12 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) :మెట్ పల్లి మండలం వెంపేట శివారులో గత నెల 25 న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మల్లాపూర్ మండలం ముత్యంపేట కు చెందిన లింగంపల్లి వెంకన్న (60) మృతి చెందాడు. మెట్పల్లి సిఐ ఏ నిరంజన్ రెడ్డి కథనం ప్రకారం వెంకన్న 25 తేదీన మెట్ పల్లి నుండి ముత్యంపేట కు వెళ్తుండగా మల్లాపూర్ వైపు నుంచి వస్తున్న ఏపీ 29 జెడ్ 2276 గల ఆర్టీసీ బస్సు వెంపేట శివారులో వెంకన్న ద్విచక్ర వాహనానికి ఢీకొట్టగా గాయపడ్డాడన్నారు. అతన్ని చికిత్స కోసం కుటుంబ సభ్యులు నిజామాబాద్ తరువాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారన్నారు. అతని పరిస్థితి విషమించడంతో మంగళవారం రాత్రి వెంకన్న మృతి చెందాడు.మృతుని కుమారుడు అంజయ్య పిర్యాదు మేరకు ప్రమాదానికి కారకుడైన డ్రైవర్ శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి, శవ పంచనామా జరిపి మృతదేహన్ని కుటుంబ సభ్యులకు మృతదేహన్ని అప్పాజెప్పినట్లు మెట్ పల్లి సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

# భూ ఆక్రమణపై విచారణ జరిపించాలి

**- రంగాపూర్ పంచాయితీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి**

**- కలెక్టర్..జిల్లా పంచాయితీ అధికారికి ఫిర్యాదు**



పెద్దపల్లి,మార్చి12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామంలో తన భార్య పేరు పై వ్యవసాయ భూమి కొనుగోలు విషయంలో ఒప్పందం ప్రకారం పూర్తి డబ్బులు చెల్లించకుండా అక్రమంగా భూ ఆక్రమణకు పాల్పడ్డ పెద్దపల్లి మండలం రంగాపూర్ పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తున్న గుమ్మడి సదయ్యపై చర్యలు తీసుకోవాలని కరీంనగర్ మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.లావణ్య అధికారులను కోరారు.ఈ మేరకు బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,జిల్లా పంచాయితీ అధికారి వీర బుచ్చయ్య లకు పిర్యాదు చేశారు.ఒప్పందం ప్రకారం కొనుగోలు చేసిన భూమికి చెల్లించాల్సిన మిగతా డబ్బులు ఇవ్వకుండా అక్రమంగా భూమిని ఆక్రమించుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.రంగాపూర్ పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న గుమ్మడి సదయ్యపై చొప్పదండి పోలీస్ స్టేషన్లో గత నెల 21న పలు సెక్షన్ల కింద కేసులు నమోదు అయినట్లు ఆవెు తెలిపారు.పంచాయితీ కార్యదర్శి సదయ్య భూ ఆక్రమణ,అసమానత ఆర్థిక లావాదేవీలపై సమగ్ర దర్యాప్తు జరిపించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

## నేడు ఏఐటియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ

# సతీష్ బాబు జన్మదిన వేడుకలు



గోదావరిఖని, మార్చి 12: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరే గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ భోగ సతీష్ బాబు జన్మదిన వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరగనున్నాయి. కార్మిక సంఘం నేతలు ఆయన ఆత్మీయులు అనుచరులు యూనియన్ కార్యకర్తలు సతీష్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. యూనియన్ లో ఎన్నో ఏండ్లుగా సేవలందిస్తూ నిస్వార్థంగా పనిచేస్తున్న సతీష్ బాబుకు స్వచ్ఛందంగా మనస్ఫూర్తిగా అందరూ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నందుకు ఉత్సాహం చూపుతున్నారు.సింగరేణి కార్మికుల సమస్యలను తనదైన శైలిలో యూనియన్ ముఖ్య నేతల దృష్టికి తీసుకెళ్తూ అధికారులతో చర్చిస్తూ పరిష్కరిస్తున్నారు.సింగరేణి బొగ్గు ఉత్పత్తితో తోడ్పడుతూ ఉద్యోగిగా సింగరేణిలో పనిచేస్తూ అటు అధికారులతో అన్ని యూనియన్ నాయకులతో సత్ సంబంధాలు కలిగి ఉండి సహాయ సహకారాలు అందిస్తూ యూనియన్ బలోపేతం కోసం పనిచేస్తున్న సతీష్ బాబు జన్మదిన వేడుకలను నేడు ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# డీసీఎం వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత..

**- 79.50 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు**

గోదావరిఖని, మార్చి 12: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్సు సిబ్బంది తో కలిసి పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్ వద్ద మంథని నుండి గోదావరిఖని మీదుగా మహారాష్ట్ర కి వెళ్తున్న డీసీఎం వ్యాన్ (%ూ-02-ఖా% 1517) ద్వారా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, డీసీఎం వ్యాన్ లో తరలిస్తున్న సుమారు 79.50 కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వాటి విలువ సుమారు 3,08,100- రూపాయలు.

పట్టుబడిన నిందితుడి వివరాలు:

ఎ-2) దేశెట్టి మారుతి, తండ్రి మల్లయ్య, 26 సంవత్సరాలు

గ్రామం శ్రీపాద కాలనీ, మంథని,

పరారిలో ఉన్న నిందితుల వివరాలు:

ఎ-1) రాచర్ల రమేష్, తండ్రి కమలాకర్, గ్రామం మంథని

ఎ-3) సిరోంచకు చెందిన యెల్లంకి వీరన్

ఎ-4) ఓదెల మహేందర్, తండ్రి వెంకటి, గ్రామం మంథని

స్వాదినపరుచుకున్న 79.50 పిడిఎస్ రైస్, డీసీఎం వ్యాన్ ను నిందితున్ని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ లకు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులతో మహిళ బావిలో ఆత్మహత్య...!

## వివరాలు తెలిపిన ఎస్సై కే. అరుణ్ కుమార్...!!



వికారాబాద్ జిల్లా మార్చి 12(ప్రజాకలం ప్రతినిధి )ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం నారేగూడ చోటు చేసుకుంది. ఎస్సై కే. అరుణ్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం పోచనోళ్ల పావని (30) భర్త పరమేష్ ఇద్దరు పిల్లలతో కలిసి నారేగూడ గ్రామంలో జీవనం సాగిస్తోంది. బుధవారం మృత్యురాలు పావని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందని సమాచారం రావడంతో ఎస్సై కే. అరుణ్ కుమార్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. మృత్యురాలు తండ్రి బుర్ర భీమయ్య తమ కూతురు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష మూడవరోజు



వికారాబాద్ జిల్లా మార్చి 12(ప్రజా కలం ప్రతినిధి )

నవాబుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష మూడో రోజు నిర్వహించడం జరిగింది .వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఏబిసిడి వర్గీకరణ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి నిర్లక్ష్యాన్ని అలాగే గ్రూప్ 1 గ్రూప్ 2గ్రూప్ 3 నోటిఫికేషన్ వర్గీకరణ అమలు కాకముందే విడుదల చేయడం సరైన పద్ధతి కాదని 59 ఉపకులాల భవిష్యత్తుని కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిక ఈ కార్యక్రమం లో ఎంఆర్పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు గుట్టకింది రవికుమార్ మాదిగ ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జ్ చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ మండల సీనియర్ నాయకులు. దేవయ్య మాదిగ చెంద్రం మాదిగ జాన్.ప ర్మానందం మాదిగ. రాంచెంద్రయ్య మాదిగ బద్రి చెంద్రం మాదిగ దశరథ్ మాదిగ వెంక టేష్మాదిగ శంకర్ మాదిగ యాదయ్య మాదిగ సుదర్శన్ మాదిగ ఈశ్వర్ మాదిగ ఈ కార్యక్రమం లో తదితరులు దాన అంజయ్య మాదిగ నిమ్మ రసం ఇచ్చి నిరసన దీక్ష విరవింప్పచేసినారు.

# లక్కినేని శాంతమ్మ కు నివాళ్ళు అర్పించిన కూసుమంచి జర్నలిస్టులు



పాలేరు మార్చి 12( ప్రజా కలం న్యూస్) గతంలో కూసుమంచి మండలంలో తహసీల్దార్ గా పని చేసిన లక్కినేని కిషోర్ కుమార్ (ప్రస్తుతం అదనపు కలెక్టర్) వారి అమ్మ లక్కినేని శాంతమ్మ ఇటీవలే స్వర్గస్థులైయ్యారు.. వారి అమ్మ దశదిన కార్యక్రమం బుధవారం కల్లూరు మండలంలో జరిగింది. కూసుమంచి మండలం జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరుకు వెళ్ళి లక్కినేని కిషోర్ కుమార్ నివాసంలో జరిగిన దశదిన కార్యక్రమంకు హాజరై శాంతమ్మకు నివాళులు అర్పించారు. లక్కినేని కిషోర్ కుమార్, వారి సోదరులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాంతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకన్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి, కూసుమంచి జర్నలిస్టులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, మాతంగి భార్గవ్, వడ్డెబోయిన వెంకయ్య, మెడవరపు రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలుదారుల రద్దీ దృష్టా మరిన్ని వసతుల ఏర్పాటు

### - పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, మార్చి 12( ప్రజా కలం న్యూస్ )

మౌళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా ప్రణాళిక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం



జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా సందర్శించారు. కూరగాయలు అమ్మే షెడ్ లు, స్టాల్స్, తోపుడుబండ్లను చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరిగి కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల వ్యాపారులతో కలెక్టర్ ముచ్చటించారు. సమస్యలు ఏమైనా ఉన్నయా, ఇంకా ఏలాంటి వసతులు అవసరం ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని చెప్పారు. లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని అన్నారు. వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను చెప్పారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులను పంపించి ప్రతిపాదనలు సిద్ధం చేయించి, పనులు చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు.

# చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది

### - పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు

### - పదవ తరగతి పరీక్షలకు సులువైన పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కలిపించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, మార్చి12( ప్రజా కలం న్యూస్)

పదో తరగతి పరీక్ష ఫలితాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అని, ఉన్నత విద్య లక్ష్య సాధనకు దిక్సూచిగా నిలుస్తాయన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. స్థానిక పాండురంగాపురం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కుహౌఅందిస్తున్న భోజనం, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, స్కూల్ పరిసరాలను పరిశీలించారు. కొనసాగుతున్న పదవ తరగతిహౌగదులను సందర్శించారు. కలెక్టర్ టీచర్ గా పలు అంశాలపై విద్యార్థులకు విద్యాబోధన చేశారు. హౌజువాలజీ పాఠ్యాంశాల పై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా ముచ్చటించారు. విద్యార్థులతో మమేకమై ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా? మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం, విద్యార్థుల కోసం తయారు చేసినటువంటి ప్రణాళిక, పరీక్షల సమయంలో ధైర్యంగా, ఒత్తిడి లేకుండా ఉండే పలు విషయాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,హౌ ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని, మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతినఆ దిశగా పయనించాలని సూచించారు. పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకంగా ఉంటాయన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని



అన్నారు. పదవ తరగతి తర్వాత అనేక ఉన్నత కోర్సులు చేయాలని సూచించారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే భవిష్యత్తు మార్గాలు చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పరీక్షలకు 10 రోజులే సమయం ఉన్నందున కాలాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలని, వెనుకబడిన విద్యార్థులుకు సహకారం అందించాలన్నారు. జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అన్నారు. ఆనతరం కలెక్టర్, స్కూల్ టీచర్ల లకు విద్యా బోధన, పరీక్షల పట్ల పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు మంచి ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని తెలిపారు. విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేసిన తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

### - పర్వతగిరిలో ఎమ్మార్పీఎస్ రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో జిల్లా నాయకులు



మార్చి12, ప్రజాకలం ప్రతినిధి ( వరంగల్/ పర్వతగిరి)

బుధవారం పర్వతగిరి మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రిలే నిరాహార దీక్షలు జిల్లా ధర్మయ్య మాదిగ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో సింగారపు రమేష్ నల్ల కండువాలు కప్పి దీక్ష ప్రారంభించడం జరిగింది. ఈ దీక్షలో వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను చట్టబద్ధత చేయకముందే గ్రూపు-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలను చేపట్టడం మాదిగలకు తీరని అన్యాయం చేయడమేనని అదే విధంగా ఉద్యోగాలలో మా వాటా మాకు వచ్చే విధంగా వర్గీకరణ చట్టబద్ధత చేసిన తర్వాతే నియమించాలని కోరనైనది. అంతే కాకుండా మాలల ఎమ్మెల్యేలకు తలొగ్గి ఈ రాష్ట్రంలో ఉన్న ఉద్యోగాలన్నీ మాలలు కొల్లగొడుతూ వర్గీకరణ అయినా కూడా మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ, మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో మాజీ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు బొట్ల కనకరాజు మాదిగ, మాదిగ ఐక్య సంఘం మండల అధ్యక్షులు బొట్ల భాస్కర్ మాదిగ, జిల్లా అనిల్ మాదిగ, చిన్న పెల్లి వెంకన్న మాదిగ, పసుల హరిప్రసాద్ మాదిగ, హర్షం యాకయ్య మాదిగ, చల్ల రాజు మాదిగ, మునిగే శ్రీకాంత్ మాదిగ, మనోజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, మెటీరియల్స్ అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

పాలేరు మార్చి 12 ( ప్రజా కలం న్యూస్ )

పాలేరు బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 21 వ తేదీ నుండి జరగనున్న పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, మెటీరియల్స్ ను అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి పేరుతో పాటు, ఎదులాపురం పాఠశాలకు జిల్లా, రాష్ట్ర స్థాయి లో మంచి గుర్తింపు తేవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరికీ ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివ కుమారి,ఉపాధ్యాయులు జలంధర్,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శేష్ రెడ్డి,నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న కిడ్నీ వ్యాధులు

### -అవగాహనతో సమస్యలకు చెక్ అంటున్న వైద్యులు - కిడ్నీ సమస్యల పై అవగాహన

హైదరాబాద్, మార్చి 12 (ప్రజాకలం ప్రతినిధి):

అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం సందర్భంగా స్టార్ హాస్పిటల్స్ కిడ్నీ సమస్యల పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉన్నాయా అంటూ 2025 థీమ్ తో ప్రజల్లో అవగాహన కల్పించారు. పెరుగుతున్న క్రానిక్ కిడ్నీ వ్యాధి సమస్య భారతదేశంలో 10 లక్షల మందిలో సుమారు 800 మంది క్రానిక్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లు వైదలు తెలిపారు. హైదరాబాద్ జనాభాలో దాదాపు 8,800 మంది కిడ్నీతో బాధపడుతూ. డయాలసిస్ లేదా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ అవసరాన్ని ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. చిన్న వయస్సులోనే తీవ్రమైన కిడ్నీ వ్యాధులు వస్తున్నాయి. ఈ సమస్యను ఎదుర్కోవాలంటే ప్రజల్లో అవగాహన తప్పనిసరి డా. గందే శ్రీధర్ అన్నారు. హైదరాబాద్‌లో సుమారు 1,200 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. గతంలో 12శాతం ఉండగా నేడు 16 శాతం కు పెరిగినట్లు లెక్కలు చెప్పారు. ఈ ఏడాది చివరికి 1,400కి పెరిగే అవకాశం ఉందన్నారు. రోగులు ట్రాన్స్‌ప్లాంట్ అంటే భయపడుతూ, డయాలసిస్ సేవలతో నెట్టుకు రావడం ప్రాణాలకు ప్రమాదం తప్పడం లేదు. స్టార్ హాస్పిటల్స్ లో ప్రపంచ స్థాయి వైద్యం అందుబాటులో ఉందని స్పష్టం




చేశారు. మధుమేహం, రక్తపోటు, అధిక బరువు కిడ్నీ కారణాలని కన్సల్టెంట్, యూరాలజీ డాక్టర్ గుంటపల్లి చిన్న మాలకొండయ్య తెలిపారు. కిడ్నీ సమస్యలను నిరోధించాలంటే ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, జీవన శైలిని మార్చుకోవడం చాలా అవసరమని నెఫ్రాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్. జ్యోత్స్న సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు రోగులు, ఇప్పటికే వైద్య చికిత్స పొందిన పలువురు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



### పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..

ఖమ్మం మార్చి 12( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలోని బుధవారం చైతన్య నగర్ లో అమృత్ పథకంలో భాగంగా 249 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు పైప్ లైన్ పనులకు వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం అభివృద్ధికి తుమ్మల బాటలు వేస్తున్నారని అన్నారు, ఖమ్మం నియోజకవర్గ ప్రజల జీవితాలతో వెలుగులు నింపడమే తుమ్మల, లక్ష్యమని తెలిపారు,ప్రజల కోసం ఉన్న అన్ని భవిష్యత్తు అభివృద్ధి పనులపై తుమ్మల గారు ప్రత్యేక దృష్టి పెడతారని తెలిపారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి

హనుమకొండ మార్చి 12 ప్రజా కలం ప్రతినిధి గ్లోబల్ హెూప్ చాలెంజ్ సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా సంక్షేమ శాఖ అధికారి (డి




డబ్ల్యు ఓ) జయంతి అన్నారు. గ్లోబల్ హెూప్ చాలెంజ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 20 మంది వికలాంగులు, వితంతువులు, అనాధలకు, నెలకు సరిపడా నిత్యవసర సరుకులను దేవుని సంఘం జనరల్ పాస్టర్ కిమ్ జ్యో చ్యోల్ కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ.. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయి జీవనం గడవనటువంటి నిరాశ్రాయులకు చేయూతనందించడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ఎల్లవేళలా వారికి అండగా ఉంటారు అని ఆమె పేర్కొన్నారు. వాతావరణం సంక్షోభాలు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి నిరంతరం సేవలు చేస్తున్న గ్లోబల్ హెూప్ ఛాలెంజ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జట్టి జయంతి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ డి కళ్యాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...


इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD
BANKING THAT'S # TWICE AS GOOD

**మారుతినగర్ శాఖ**
నెం. 8-3-221/1, షాలిమార్ అపార్ట్‌మెంట్స్, మధురానగర్, యూసుఫ్‌గూడ రోడ్డు, హైదరాబాద్-500038

**అనుబంధం-IV (రూల్ 8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9తో చదువబడే సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **ఇండియన్ బ్యాంక్, హైదరాబాద్, మారుతినగర్ శాఖ** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజులు లోగా ఒసిసి ఖాతా 50035858875లో 11.12.2024 తేదీన నోటీసులో పేర్కొన్న మొత్తం **రూ.71,88,503/- (డెబ్బై ఒక లక్షల ఎనభై ఎనిమిది వేల ఐదు వందల మూడు రూపాయలు మాత్రమే)** తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత 1. మెస్సర్స్ మైక్రో పెరిపెరల్ (రుణగ్రహీత)** ఇం.నెం. 8-3-214/51, 2వ అంతస్తు, శ్రీనివాస కాలనీ వెస్ట్, మైత్రివనం ఎదురుగా, అమీర్‌పేట, హైదరాబాద్- 500038. **2. శ్రీ కాక చిదంబరరావు (ప్రొప్రయిటర్ & గ్యారంటార్)** ఇం.నెం. 8-3-833/ఎ/1,2,3, ఫ్లాట్ నెం. 714-ఎ, ఉషా ఎన్‌క్లేవ్, నవోదయ కాలనీ, యల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073. **3. శ్రీమతి కె. సృజిని (గ్యారంటార్)** భర్త శ్రీ కె. చిదంబరరావు, ఇం.నెం. 8-3-833/ఎ/1,2,3, ఫ్లాట్ నెం. 714-ఎ, ఉషా ఎన్‌క్లేవ్, నవోదయ కాలనీ, యల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073. **మెస్సర్స్ మైక్రో పెరిపెరల్ (రుణగ్రహీత)** శ్రీ కాక చిదంబరరావు (ప్రొప్రయిటర్ & గ్యారంటార్ ) & శ్రీమతి కె. సృజిని (గ్యారంటార్) కోరుతూ డిమాండ్ నోటీస్ తేది **11.12.2024**న జారీచేసి యున్నారు.

రుణగ్రహీత మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా 12వ రోజు మార్చి, 2025, సదరు రూల్స్ యొక్క రూల్ 8 మరియు 9తో చదువుకొనే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతని / ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ దిగువ వివరించిన ఆస్తి యొక్క స్వాధీనతను ఈ దిగువ సంతకందారు స్వాధీనపర్చుకున్నారు.

11.03.2025 నాటికి రూ. 73,98,088/- (డెబ్బై మూడు లక్షల తొంభై ఎనిమిది వేల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు ఆపై వడ్డీతో కలిపి ఇండియన్ బ్యాంక్ యొక్క చార్జికి లోబడి ఉండగలదు.

**స్థిరాస్తి యొక్క వివరములు**

**ఆస్తి:I:** శ్రీమతి కాకా సృజిని భర్త శ్రీ కె.చిదంబరరావు పేరున కద్తాల్ గ్రామం, ఆమన్‌గల్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల ఎల్.పి.నెం. 276/08/హెచ్ఆర్ఒ/హెచ్2లో సర్వే నెం. 793లో 500 చ.గ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 20 కలిగిన భూమి యొక్క భాగం పూర్తిగా మరియు సరిహద్దులు ఈ విధంగా: ఉత్తరం:60'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.21, తూర్పు: 40'-0" వెడల్పు రోడ్డు, పడమర: పార్ట్యూన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క భూమి.

**ఆస్తి:II:** యల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ వద్ద గల సర్వే నెం. 74 & 93లో ఆవరణం నెం. 8-3-833/ఎ/1, 2, 3, 8, 8/1 & 8/3లో 40 చ.గ.లు లేదా 33.44 చ.మీ.ల విస్తీర్ణం భూమి యొక్క అవిభాజ్య వాటాతో పాటు కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా 1785 చ.అ. విస్తీర్ణంతో ఉషా ఎన్‌క్లేవ్ యొక్క 'ఎ' బ్లాక్‌లో 7వ అంతస్తులో మునిసిపల్ నెం. 8-3-833/ఎ/1, 2, 3/714-ఎ కలిగి ఉండి నెం. 714 కలిగి ఉన్న ఫ్లాట్ పూర్తిగా మరియు సరిహద్దులు ఈ విధంగా: ఉత్తరం: 713 'ఎ' బ్లాక్, దక్షిణం: 701 'ఎ' బ్లాక్, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.

**తేది : 12.03.2025** | **సం/- అధీకృత అధికారి,**
**ప్రదేశం: హైదరాబాద్** | **ఇండియన్ బ్యాంక్**



**NOTICE**

1913 ఇండియన్ కంపెనీల చట్టం కింద స్థాపించబడిన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPC), తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, కొండాపూర్ గ్రామంలోని సర్వే నెం.218/1 వద్ద 865.26 చదరపు మీటర్ల ఖాళీ భూమిని లీజుకు తీసుకోవడానికి ఉద్దేశించబడింది, ఇది ఉత్తరం- 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం- పొరుగు భూమి, తూర్పు- 100 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం- 40 అడుగుల వెడల్పు రోడ్డు సరిహద్దులుగా ఉంది.

దాని యజమాని మరియు టైటిల్ హోల్డర్ల (1) శ్రీమతి. వుయ్యూరి ఉషా రాణి, W/o. శ్రీ. V. నారాయణ రెడ్డి (2) వుయ్యూరి నారాయణ రెడ్డి, S/o. వి.వి. బసివి రెడ్డి - 20 సంవత్సరాల కాలానికి. పైన పేర్కొన్న పేర్లు కాకుండా వేరే ఎవరికైనా ఆ ఆస్తిపై ఏదైనా హక్కు లేదా దావా ఉంటే, ఈరోజు నుండి 7 రోజుల్లోపు ఈ క్రింది చిరునామాలో BPCLకి తెలియజేయవచ్చు.

టెరిటరీ మేనేజర్ (రిటైల్), హైదరాబాద్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాద్ టెరిటరీ ఆఫీస్, పోస్ట్ బ్యాగ్ నెం. 4, పిఒ: హెచ్‌సిఎల్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రోడ్, చెర్లపల్లి, హైదరాబాద్-500051

## పాఠశాల పిల్లలకు విద్యాసామగ్రి అందజేత



కాల్వశ్రీరాంపూర్,మార్చి12:( ప్రజాకలం ప్రతినిధి)మండలంలోని ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు కీర్తిశేషులు ముస్కు లింగారెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారులు బుధవారం విద్యాసామగ్రిని అందజేశారు.44 మందికి పెన్నులు,పెన్సిల్లు,రబ్బర్లు,స్కేళ్ళను ముస్కు మధుకర్ చేతుల మీదుగా పాఠశాల పిల్లలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తయారు చేస్తున్నామని,వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులను ప్రారంభిస్తామన్నారు.దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని,పిల్లలకు నాణ్యమైన విద్యను (క్వాలిటీ ఎడ్యుకేషన్) అందిస్తున్నామన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి పాఠశాలలో చేర్పించి నాణ్యమైన ఉచిత విద్యతో పాటు సకల సౌకర్యాలు పొందాలని ఈర్ల సమ్మయ్య కోరారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,కొనుకటి శ్రీవాణి,ముసుకు మధుకర్,గ్రామస్తులు,పిల్లలు పాల్గొన్నారు.

## వాహనానికి నెంబర్ ప్లేట్ తప్పనిసరి..

**- టూ వీలర్ హెల్మెట్ ధరించాలి**

**- వాహనానికి సంబంధించిన పత్రాలు వెంటే ఉండాలి**

**- ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావు**



గోదావరిఖని, మార్చి 12: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని ప్రధాన కూడళ్ళ లో బుధవారం నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఆపి నెంబర్ ప్లేట్లు లేని వాహనాలకు నెంబర్ ప్లేట్లను బిగించడం జరిగిందని రామగుండం ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావు తెలిపారు. అనంతరం ఫైన్ కూడా వేయడం జరిగిందన్నారు. వాహనదారులు వాహనానికి నెంబర్ ప్లేటు ముందు, వెనుక తప్పనిసరిగా ఉంచాలని, టూవీలర్ నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన పత్రములు వెంటే ఉండాలని, ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని ట్రాఫిక్ సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై హరి శేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**- మహిళా వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం**



పెద్దపల్లి,మార్చి12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)జిల్లాలో వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం పిఈటిఏ-టిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి మాధవి,జిల్లా యువజన క్రీడల అధికారి ఎ.సురేష్,పెద్దపల్లి మండల విద్యాశాఖాధికారి సురేందర్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ,జిల్లా కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డిఈఓ మాధవి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని,ఆటలు ఆడడం వల్ల విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని అన్నారు.క్రీడలలో పాల్గొనడం వల్ల విద్యార్థులలో క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఆమె తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా వ్యాయామ విద్య ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేల్పుల సురేందర్,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్,పిఈటిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి రవి,శోభ,జిల్లా కమిటీ సభ్యులు నక్క శ్రీనివాస్,శ్రీధర్,ప్రణయ్, సదయ్య విష్ణు,మహేందర్,వెంకట్ మరియు మహిళా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



ఎండపల్లి, మార్చి 12 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు కలిసి సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లుల ను 12వ తేదీ నుండి అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున రావాల్సిన పెండింగ్ బిల్లులను అడుగుటకు చలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా బుధవారం రోజున ఉమ్మడి వెల్గటూర్ మండల పరిధి లోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు అరెస్ట్ అయిన వారి లో మాజీ సర్పంచు లు బోడకుంట రమేష్, బాలసాని రవి గౌడ్, చల్లూరి రూపారాని- రామచంద్రం, గాగిరెడ్డి లింగమ్మ- రాజేశ్వర్ రెడ్డి, పొన్నం స్వరూప- తిరుపత మాజీ సర్పంచ్ లను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.

## జుజ్జలరావుపేట పాఠశాల పై సంతృప్తి వ్యక్తం

**- జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి రవికుమార్**

పాలేరు మార్చి 12(ప్రజా కలం న్యూస్) కూసుమంచి : మండలం పరిధిలోని బుధవారం జుజ్జులరావుపేట ప్రాథమిక ఉన్నత పాఠశాల లో తనిఖీల్లో భాగంగా సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా మోనిటరింగ్ అధికారి బుధవారం నాడు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, జుజ్జులరావుపేట నందు రెండో తరగతి విద్యార్థులకు ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి సర్వేలో భాగంగా జరుగుతున్న ఆంగ్ల పరీక్ష జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇంగ్లీషు భాషలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో నిర్వహించబడుతున్న వివిధ రికార్డులను రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాల నిర్వహణ పరిశు



భ్రత విద్యార్థుల క్రమశిక్షణ చక్కగా నిర్వహిస్తున్నందుకు ప్రధానోపాధ్యాయులను సిబ్బందిని అభినందించారు. ప్రధానోపాధ్యాయులు బి నరసింహారావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-1 లో ఘనంగా 58వ క్రీడా వార్షిక దినోత్సవ వేడుకలు..

**- విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం**



గోదావరిఖని మార్చి 12: (ప్రజా కలం ప్రతినిధి)

వర్క్ ఫీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ రామగుండం ఏరియా 1 ఆధ్వర్యంలో 58వ క్రీడా వార్శికోత్సవ కార్యక్రమం గోదావరిఖని సి.ఇ.ఆర్ క్లబ్ లో బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జియం ఆర్జీ-1, డబ్ల్యూ పి ఎస్ అండ్ జి ఏ ప్రసిడెంట్, ఆర్జీ.1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్జి.1లో వివిధ గనులు, డిపార్ట్ మెంట్ లో పనిచేస్తున్న ఉద్యోగులు మరియు మహిళ ఉద్యోగినులకు గతంలో వివిధ అంశాలలో డబ్ల్యూ పి ఎస్ అండ్ జిఏ అధ్వర్యంలో క్రీడా పోటీలలో గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులు ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సంవత్సరం 2024-25 ఛాంపియన్ షిఫ్ సాధించిన ఆదిత్య 11 ఇంక్లైన్ బదిలీ వర్కర్, మహిళా ఛాంపియన్ షిఫ్ సాధించిన స్వప్న 1 ఇంక్లైన్ ఉద్యోగి, తిరుపతి రెడ్డి, ఆపరేటర్ ఓసి.5 లకు కోల్ ఇండియాలో గోల్డ్ మెడల్ సాధించిన వారికి మెడల్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం వార్షిక క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా జియం మాట్లడుతూ ప్రతి సంవత్సరము ఉద్యోగుల మానసికోల్లసానికి, ఆత్మ స్థైర్యం పెంపొందించుటకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని ఈ క్రీడా పోటీలు మానసిక పరివర్తనకు ఎంతో దోహద పడతాయని తెలిపారు. సందర్భంగా జియం కు డబ్ల్యూ పిఎస్ అండ్ జి ఏ అధ్వర్యంలో క్రీడాకారులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం ఏఐ.టి.యు.సి సెంట్రల్ సెక్రటరీ కె.స్వామి,సిఏంఓఏఐ ప్రతినిధి రావుల దామోదర్, ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మద్దీ ఎల్లయ్య, డిజియం పర్సనల్, చీఫ్ కొ-ఆర్డినేటర్ కిరణ్ బాబు, సీనియర్ పిఓ, హనరబుల్ సెక్రటరి బంగారు సారంగపాణి, అధికారులు రవీందర్ రెడ్డి, శ్రవణ్ కుమార్, వీరారెడ్డి, సీనియర్ పిఓ హనుమంతరావు, క్రీడా సూపర్ వైజర్ రమేశ్, కో-ఆర్డినేటర్ సంతోష్ రెడ్డి, సత్యనారాయణ, క్రీడాకారులు,క్రీడా అభిమానులు ఇంకా ఉద్యోగులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్ ఆర్ పి యస్ రిలేనిరాహార దీక్షలు

**- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు**

**- వావిలాల స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు**

**- వావిలాల సాంబశివరావు ఎంఎస్పి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు**

ములుగు జిల్లా (ఏటూర్ నాగారం) మార్చి 12 (ప్రజాకలం ప్రతినిధి)

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేశాకే ఉద్యోగ పోటీ పరీక్షల ఫలితాలు విడుదల చేయాలని కోరుతూ ఏటూర్ నాగారం అంబేద్కర్ సెంటర్ ఆవరణంలో గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఏటూర్ నాగారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏంపల్లి జాషువా మాదిగ, నూగురు వెంకటాపురం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోకల శివ మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు నిర్వహించారు. అనంతరం వావిలాల స్వామి మాదిగ, వావిలాల సాంబశివరావు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీ సమావేశా లలో చట్టబద్ధత చేసి ఈరోజు విడుదల చేసిన గ్రూప్ వన్ ఉద్యోగాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. అప్పటివరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా విడుదల చేస్తున్న ప్రకటన నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఏటూర్ నాగారం గ్రామపంచాయతీ ఆవరణంలో నిరసన దీక్షలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ పై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ యొక్క మాటకు కట్టుబడి లేకుండా ఉన్నారని అన్నారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపడతామని, అందుకోసం క్యాబినెట్ తీర్మానం మేరకు మార్చి 12 వరకు అసెంబ్లీలో వర్గీకరణ చట్టం చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, దానిని విడుదల చేయకుండా పక్కనపెట్టి, నేటి రోజున గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను విడుదల చేస్తామని టీజీపీఎస్సీ ద్వారా ప్రకటన చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు మరియు ఎస్సీల్లో ఉన్న ఇతర కులాలకు



అన్యాయం చేయచూ స్తున్నారని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఉద్యోగ ఫలితాల ప్రకటన, నియామకాలు నిలిపివేయాలని డిమాం డ్ చేశారు. ఈ నిరసన దీక్ష కార్యక్ర మంలో వావిలాల సాంబశివరావుమాదిగ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు, వావిలాల స్వామి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు, తోకల శివ ఎంఆర్పిఎస్ నూగురు వెంకటాపురం మండల అధ్యక్షులు, వేల్పుల మనోజ్ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి, గుద్దేటి చంటి ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి, ఏంపెల్లి జాషువా ఎటునాగారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు,ఏంపల్లి శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి




పాలేరు మార్చి 12( ప్రజా కలం న్యూస్)

బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రం చేస్తానని 2021 లో సీఎల్పీ లీడర్ గా ఉన్న ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క . 2023 ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థిగా పోటీ చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటగా 6 నెలలోపే ప్రజలకి సౌకర్యంగా ఉండే బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. వారిద్దరు కూడా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రి పదవులు బాధ్యతలు ఉన్నటువంటి వారు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బచ్చోడు గ్రామాన్ని మండలం చేయాలని అఖిలపక్ష నాయకులు నిమ్మల నర్సిరెడ్డి కోరారు.

ఈరోజు బచ్చోడు గ్రామ సంతలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఏర్పడ్డ తర్వాత కొత్త జిల్లాలు. కొత్త రెవిన్యూ డివిజన్లో. కొత్త మండలాలు ప్రజలకు అనుకూలంగా చేశారని. కానీ బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రం చేస్తానని 2024 డిసెంబర్ 12వ తారీఖున అభివృద్ధి పనులకు శంకుస్థాపన బచ్చోడు గ్రామం వచ్చినప్పుడు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి బచ్చోడు గ్రామాన్ని మండలం చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలు చేయలేదని కాంగ్రెస్ కనుక కొత్త మండల ప్రతిపాదన వస్తే మొదటిగా బచ్చోడే మండలంలో చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారని నరసింహారెడ్డి అన్నారు. 18 గ్రామపంచాయతీ తీర్మానాలు. 8 ఎంపీటీసీ సభ్యుల తీర్మానాలతో కూడిన వినతి పత్రాలను వివిధ రూపాలలో మంత్రులకు. ప్రభుత్వ అధికారులకు అందజేయడం జరిగిందని అన్నారు. బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయకపోతే రాబోవు రోజుల్లో ఆమరణ నిరాహార దీక్షలకు ప్రాణ త్యాగాలు కూడా వెనకాడే ప్రసక్తి లేదని . 12 మార్చి 27 వరకు జరిగే అసెంబ్లీ సమావేశాలలో తీర్మానం చేయించాలని తిమ్మిడి హనుమంతరావు అన్నారు. బచ్చోళ్లో సంత పెట్టడం వల్ల చుట్టూ 25 గ్రామాల ప్రజలు వ్యాపారరీత్యా అన్ని రకాలుగా అందుబాటులో ఉందని ప్రజలు చెప్పుకుంటున్నారని ఇంకా బచ్చోడు గ్రామాన్ని మండలం చేస్తే అందరికి సెంటర్ గా ఉంటుంది అందుబాటులో ఉంటుంది ప్రయాణాలకు కూడా అని సౌకర్యాలు గా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష సంఘాల నాయకులు జక్కుల యాదగిరి, తాటికొండ అనంత చారి,ఎన్నబోయిన వెంకటరమణ, కోడి ఎలమంచి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నీరుడు రమేష్.గుజ్జ రామకృష్ణ, దారమల శ్రీరాములు, నిమ్మర బోయిన రాములు, అంగిరేకుల రమణ, గొర్రెపాటి సాలయ్య, ఆరెంపల వెంకన్న, గుజ్జ రాంబాబు.ఆమంచి హనుమంతరావు, గొర్రెపాటి రామచంద్రు, గొర్రెపాటి సైదులు, గొర్రెపాటి రామచంద్రు, చింతల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధి పనులు వేగవంతం

**- పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ వెంకటేష్**



పెద్దపల్లి,మార్చి12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పట్టణంలోని ప్రధాన రహదారులను ఆధునీకరించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు.పట్టణంలో ప్రధాన రహదారులైన అమర్ నగర్ నుండి పెద్ద మజీద్ వరకు,దేవిడి నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు టీయూఎఫ్ఐడీసీ నిధులతో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

పట్టణంలో రోడ్ల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు.రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా మిషన్ భగీరథ పైపులైన్లు దెబ్బతింటే వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.రోడ్ల పనుల వల్ల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ రోడ్ల అభివృద్ధి పనుల వల్ల పెద్దపల్లి పట్టణంలోని ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్,వార్డు ఆఫీసర్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీ

**- అవకతవకలు జరగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు**

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్ కుమార్**



పెద్దపల్లి,మార్చి12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా ఆయన కార్యాలయం లోని రికార్డులను,లావాదేవీలను పరిశీలించారు.అలాగే,కార్యాలయ సిబ్బందితో మాట్లాడి,రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ తనిఖీలో భాగంగా ప్రవీణ్ కుమార్ కార్యాలయంలోని లోపాలను గుర్తించి, వాటిని సరిచేయాలని సిబ్బందిని ఆదేశించారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీకి సంబంధించిన మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## స్వశక్తి మహిళలు స్త్రీ నిధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలి..

**- ఇంచార్జ్ కమిషనర్ జే. అరుణశ్రీ**



గోదావరిఖని, మార్చి 12: (ప్రజా కలం ప్రతినిధి)

స్వశక్తి మహిళలు స్త్రీ నిధి రుణాలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమీషనర్ జే. అరుణశ్రీ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో రామగుండం పట్టణ సమాఖ్య ప్రతినిధులు, ఆర్ పి లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ.. ప్రతి సమాఖ్యలో అర్హులందరూ స్త్రీనిధి రుణాలను పొందేలా అన్ని సంఘాలకు ఇ కె వై సి లు ముందుగానే తయారు చేయాలని పేర్కొన్నారు.అన్ని సంఘాల పొదుపు ఖాతాలు ముందుగానే ఆన్ లైన్ అప్ డేట్ చేయించాలని అన్నారు. ఈ సమావేశం లో డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ సతీష్ స్త్రీనిది రీజినల్ మేనేజర్ దుర్గ ప్రసాద్, టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక, కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన నాయకులు

గొల్లపెల్లి మార్చి 12 ప్రజాకలం ప్రతినిధి గొల్లపెల్లి మండలం వెనుగుమట్ల , బొంకూర్ గ్రామలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారికి సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నిషాంత్ రెడ్డి నాయకుల తో కలిసి ప్రారంభించారు .గత సంవత్సరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సీసీ రోడ్డు వేయిస్తామని హామీ ఇవ్వగా ఇప్పుడు ఆ హామీ నెరవేర్చి నిధులు కేటాయించారు. ప్రభుత్వ విప్ కు వెనుగుమట్ల, బొంకూరు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రామ్ గోపాల్ రెడ్డి ధర్మకర్తలు ఎల్లల లింగారెడ్డి సతీష్ గౌడ్ , అవునూరి శ్రీధర్ పూటూరి అనుష సతీష్ గౌడ్, రాజేశ్వర్ రావు, రామ్మోహన్ రెడ్డి ఎల్లలా శ్రీనివాస్ రెడ్డి నేరేళ్ళ దేవేందర్ గౌడ్ ,స్వామి ఎల్లలా విక్రమ్ రెడ్డి ,తిరుపతి గౌడ్ నంద గౌడ్ క్యాస సాగర్ తదితరులు పాల్గొన్నారు.



### పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి దృష్టికి గిరిజన సమస్యలు వివరించిన

# ఏబీవీపీ నాయకులు రాజేష్ నాయక్

కడ్తాల్, మార్చి 11, (ప్రజా కలం)




ఈనెల 9 వ తారీఖున ఢిల్లీలో జరిగిన వికసీత్ భారత్ నేషనల్ యూత్ పార్లమెంట్ లో పాల్గొన్న రాజేష్ నాయక్ తెలంగాణ తరుపున గిరిజనులు ఎదురుకొంటున్న సమస్యలను యూత్ పార్లమెంట్ లో ప్రసంగిస్తూ భారత దేశం ఒక విబిన్నా సంస్కృతి సంప్రదాయల దేశమని ఇందులో గిరిజనులు ప్రత్యేకమైన స్థానాని కలిగి ఉన్నారని అన్నారు. గిరిజనులు అనేక వందల సంవత్సరాలుగా సహజ వనరుల మద్య జీవిస్తూ వారి ప్రత్యేక సంస్కృతి ఆచారాలు బాషాలను పోసించుకుంటున్నారాని అన్నారు. ఐతే దేశానికి స్వతంత్ర వచ్చి 75 ఏళ్ళు గడుస్తున్న నేటికీ కనీస సౌకర్యాలు లేకపోవడం దారుణమన్నారు.. నేటికీ గిరిజన ప్రాంతంలో అనేక చోట్ల తాగటానికి మంచి నీళ్లు కరెంటు రోడ్డు లాంటి కనీస సౌకర్యలు లేవని వివరించారు.

ప్రభుత్వం ఇవేమి పట్టించు కోకుండా గిరిజనులు హక్కులు చట్టాలను కాలరాస్తూ ఆదివాసుల మనుగడకే ముప్పు కలిగే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు.

అదేవిదంగా 1/70 %బాజుూూ% లాంటి గిరిజన చట్టాలు పటిష్టంగా అమలు చెయ్యాలని కోరారు.కనీస సౌకర్యాలు లేకుండా గిరిజన ప్రాంతంలో కళాశాలలు పాఠశాలలు ఉన్నాయని వాటిని మొరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా కృషి చెయ్యాలని %ుణూ% ద్వారా ఉన్నత విద్యను అభ్యాసిస్తున్న గిరిజన విద్యార్థులకు లోన్స్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని యూత్ పార్లమెంట్ లో ప్రసంగిస్తున్న అక్కడ ముఖ్య అతిధిగా విచ్చేసిన కేంద్ర గిరిజన సహాయ మంత్రి శ్రీ దుర్గాదాస్ ఉయ్కే గారిని కోరారు...అనంతరం మంత్రి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మీరు చెప్పిన సమస్యల పరిష్కరానికి కృషి చేస్తామని కేంద్ర మంత్రి వివరించారు.

# నాణ్యతా ప్రమాణాలు లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు

## మున్సిపల్ డిఈ దృష్టికి తీసుకెళ్లిన

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి

బాలాపూర్, మార్చి 11, (ప్రజా కలం)



మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం అల్మాస్ గూడ గ్రామం 26 డివిజన్ హనుమాన్ నగర్ కాలని రోడ్ 1 లో గత రెండు నెలల క్రితం చేసిన డ్రైనేజి పనులు అద్వానంగా ఉన్నాయని హనుమాన్ నగర్ కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి దృష్టికి తీసుకొచ్చిన సందర్భంలో నేను కాలనీ వాసులతో కలసి కాలనీలో పర్యటించి అస్తవ్యస్తంగా ఉన్న యుజిడి పనుల్ని గమనించగా సంబంధిత కాంట్రాక్టర్ ఏ మాత్రం నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా అద్వానంగా చేసారని ఈ విషయాన్నీ మున్సిపల్ డి ఈ దృష్టికి తీసుకెళ్లి ప్రజాధనం వృధా కాకుండా డ్రైనేజి పనులు సక్రమంగా చేయించే బాధ్యత మున్సిపల్ అధికారులదే అని గుర్తు చేస్తానని కాలనీ వాసులకు చెప్పటం జరిగింది.అలాగే బడంగ్ పేట్ మున్సిపల్ కమీషనర్ ఈ విషయంలో దృష్టి పెట్టి సంబంధిత కాంట్రాక్టర్లు సీసీ రోడ్లు గాని డ్రైనేజి పనులు గాని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే వారికి బిల్స్ ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నవారు మల్లారెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణ , వెంకటేష్ గౌడ్ ,తిరుపతి రావు కరుణాకరెడ్డి మహమ్మద్ వలి , శశిధర్ ,శ్రీకాంత్ ,కృష్ణా రెడ్డి ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ రెడ్డి మహిళల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి

బాలాపూర్, మార్చి 11,(ప్రజా కలం)






నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాల్ లో జరిగిన అంతర్జాతీయ రెడ్డి మహిళల దినోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలంటే కేవలం ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వ్యాపారాలు సైతం స్వతహాగా చేయగలుగుతున్నారని అన్నారు. స్త్రీ అంటే మాతృమూర్తిగా ఒక అక్కగా ఒక చెల్లెగా ఒక భార్యగా ప్రతి ఒక్క బాధ్యతను తన భుజ స్కందాలపై వేసుకొని తన కుటుంబాన్ని చక్కబెడుతుందని అన్నారు. అటువంటి మహిళకు సమాజం ఎప్పుడు కృతజ్ఞత చూపాలని కోరారు. ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన రెడ్డి జాగృతి కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి అధ్యకుడు పిట్ట శ్రీనివాస్ రెడ్డి, కొట్టం మధుసూదన్ రెడ్డి, రెడ్డి జాగృతి మహిళ అధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, సిని నటుడు శివారెడ్డి, వివిధ రంగాల్లోనీ మహిళా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా ఎలాంటి ఆందోళన లేకుండా

# ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

### పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన రెడ్డి సంఘం తుక్కుగూడ అధ్యక్షుడు చింతల సింహారెడ్డి

మహేశ్వరం, మార్చి 11,(ప్రజా కలం)



తుక్కుగూడ మున్సిపాలిటీలో చదువుతూ పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులందరికీ, రెడ్డి సంఘం తుక్కుగూడ అధ్యక్షుడు చింతల సింహారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులంతా ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని కోరారు ఈ సందర్భంగా సింహా రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎవరైనా పదో తరగతిలో పదికి పది జిపిఏ(10జి పి ఏ ) సాధిస్తే వారికి పదివేల రూపాయలు(10,000/-) నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేస్తానని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్పొరేట్లకు దోచిపెట్టె బడ్జెట్




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాంబశివరావు



తుక్కుగూడ లో ర్యాలీ నిర్వహించిన సిపిఐ

### పేదల మీద 97% పన్నులు వసూలు చేస్తూ

### కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న వైనం

### దేశ సంపద డ్యూటీ చేస్తున్న కార్పొరేట్లు మోడీ వారికి భజన

### పేద వాళ్ళ ఆర్థిక పరిస్థితి దిగజారిందని కానీ కార్పొరేట్ల సంపద 100 రెట్లు పెరిగింది

### తుక్కుగూడ లక్ష్మీ గార్డెన్ లో జరిగిన సిపిఐ జిల్లా స్థాయి సెమినార్ లో పాల్గొన్న

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోణం నేని సాంబశివరావు

### ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి

మహేశ్వరం, మార్చి 11,(ప్రజా కలం)



సమావేశంలో పాల్గొన్న సిపిఐ పార్టీ కార్యకర్తలు

కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్న నరేంద్ర మోడీ పేదవారిని మరింత దిగదార్చి కార్పొరేట్లకు భజన చేస్తున్న మోడీ బండారాన్ని ప్రజలు గుర్తించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావు అన్నారు.మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ లక్ష్మీ గార్డెన్ లో జరిగిన సిపిఐ జిల్లా స్థాయి సెమినార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో పేద వాళ్ళ ఆర్థిక పరిస్థితి దిగజారిందని కానీ కార్పొరేట్ల సంపద 100 రెట్లు పెరిగిందని ఇది ఏమి మాయ నరేంద్ర మోడీ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

పన్నుల విధానాన్ని మార్చి జిఎస్టి పేరుతోటి పేదల మీద 97% పన్నులు వసూలు చేస్తూ వసూలు చేసిన డబ్బులను కార్పొరేట్లకు మేపుతున్నాడని ఆయన విమర్శించారు.

దేశంలో ఖనిజ సంపద ప్రకృతి సంపదలను కార్పొరేట్లు యవేచ్ఛగా దోచుకుపోతున్న నరేంద్ర మోడీ వారికి మరింత దోచుకునే అవకాశాలు కల్పించడం బాధాకరమని ఆయన మండిపడ్డారు.ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామిక వాదుల మీద కవులు కళాకారుల మీద దాడులు హత్యలు జరుగుతున్నాయని ఇది ముమ్మాటికీ కార్పొరేట్ల ప్రభుత్వమని ఆయన అన్నారు ప్రజలు తిరుగుబాటు చేస్తేనే ప్రభుత్వాలు రాజ్యాలు మారతాయని శ్రామిక రాజ్యాన్ని నిర్మాణం చేయడానికి ప్రతి కమ్యూనిస్టు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు

ప్రముఖ సైకాలజిస్ట్ లక్ష్మణ్ మాట్లాడుతూ మానసిక దృఢత్వంతో మంచి ఆలోచనలు మంచి వ్యక్తిత్వం కలిగిన వారు దేనినైనా విజయం సాధిస్తారని ఆయన తెలిపారు

కమ్యూనిస్టుల త్యాగాలు చాలా గొప్పవి వాటిని ప్రజలకు అందే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షునిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి రాష్ట్ర సమితి సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు పానుగంటి పర్వతాలు ముత్యాల యాదిరెడ్డి కే రామస్వామి, మహేశ్వరం నియోజకవర్గం బి దత్తు నాయక్, కావలి నరసింహ ఓరుగంటి యాదయ్య పై మీద జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి టి రామకృష్ణ ఎం ప్రబలింగం బీ జంగయ్య బాతరాజు నరసింహ పబ్బతి లక్ష్మణ్ ఎం శ్రీను ఆర్ యాదగిరి నీలమ్మ బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పల్నాటి యాదయ్య కె.రాజు , దేవేంద్ర గౌడ్ బ్రహ్మచారి, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు

# మాట నిలబెట్టుకోకుంటే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా

- ఎస్సీ వర్గీకరణ అయ్యేంతవరకు అన్ని ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి
- ఏం ఎస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ
- మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర నవీన్ కుమార్

మహేశ్వరం, మార్చి 11, (ప్రజా కలం)



మాట నిలబెట్టుకోకుంటే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఏం ఎస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర నవీన్ కుమార్ అన్నారు.మహేశ్వరం మండల కేంద్రంలో రిలే నిరసన దీక్షలు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెనివెంటనే వర్గీకరణ చేసినాకనే ఉద్యోగ నియమకాలు చేపడతామని భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చినసంగతి అందరికీ తెలిసిందే నేడు మాట నిలబెట్టుకోకుంటే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం గ్రూప్ 1గ్రూప్2 గ్రూప్ 3 తో పాటు ఇతర ఉద్యోగ నియామక ఫలితాలను ఈనెల 19వ తారీఖు వరకు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది దానివల్ల దళిత కులాలు నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు ఈ నెల 12న శాసనసభ సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత తీసుకొస్తామని సీఎం చెప్పారని ఆ ప్రక్రియ పూర్తికాకుండానే ఉద్యోగాల భర్తీని ఎందుకు చేపడుతున్నారని ప్రశ్నించారు వర్గీకరణ చట్టబుద్ధత కానీ పక్షంలో ఏ లాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగల నిరసన సెగ తగులుతదని హెచ్చరిస్తున్నాం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకొని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వ్యవహార శైలి ఉన్నది వెంటనే ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే ఉద్యోగ నియమకాలు చేపట్టాలి లేదంటే రేవంత్ రెడ్డి కి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తాం చట్టబద్ధత కల్పించేంత వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతూనే ఉంటాయి మందకృష్ణ మాదిగ ఎలాంటి నిర్ణయం తీసుకున్న నిర్ణయం తీసుకున్న ఇలాంటి ముట్టడికైనా మాదిగలు అందరూ సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, ఎంఎస్పి మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి మండల ఉపాధ్యక్షులు నడికూడా అర్జున్ మాదిగ,మంగళపల్లి సుమన్ మాదిగ , అదిరాల స్వామి మాదిగ,మహేశ్వరం మండలం ఉపాధ్యక్షులు ఆదిరాల అర్జున్ మాదిగ, ఎర్ర శేఖర్ మాదిగ,ఎర్ర యాదగిరి మాదిగ, మంద మహేష్ మాదిగ, ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు ఆలేటి వినయ్ మాదిగ,రావు గళ్ళ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ లను మార్చాలి

### కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

మల్కాజిగిరి మార్చ్ 12 ( ప్రజా కలం ప్రతినిధి)
మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్



డివిజన్ పరిధిలోని ఉత్తమ నగర్ లో జనవాసాల మధ్య ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ బుధవారం పరిశీలించారు.గత కొంతకాలంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ద్వారా షార్ట్ సర్క్యూట్ అవుతుందని దానివల్ల భయాందోళన గురవుతున్నామని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ బుధవారం సంఘటన స్థలానికి వెళ్లి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పరిస్థితిని పరిశీలించారు.విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను పక్కకు జరపాలని విద్యుత్ అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక కావాలి బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్,బైరు అనిల్, నర్సింగ్ రావు ,మర్రి శీను, నందు,కాలనీవాసులు రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు

## బైరి శంకర్ ను సన్మానించిన మార్కంటి ఏగొండ

గజ్వేల్:12 మార్చి 2025 (ప్రజా కలం ప్రతినిధి )



గజ్వేల్ లో బీజేపీ ఆద్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్ కు సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మార్కంటి ఏగొండ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేయాలన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందన్నారు.

## రాజకీయ కక్షతోనే జంక్షన్ల కూల్చివేతలు

### -మాజీ శాసనసభ్యులు నడపెల్లి దివాకర్ రావు

మంచిర్యాల : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంచిర్యాల పట్టణంలో నిర్మించిన జంక్షన్లను కూల్చివేయడాన్ని నిరసిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ . అనంతరం నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో మంచిర్యాల పట్టణంలో రూ. 4 కోట్లతో జంక్షన్లను నిర్మిస్తే కేవలం స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు రాజకీయ కక్ష తో సర్కిల్ కుదింపు నెపంతో జంక్షన్ లను కూల్చివేయడం చాలా దారుణమని నా పై రాజకీయ కక్షతో ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని అన్నారు. పట్టణంలోని ఐబీ చౌరస్తా నుంచి లక్ష్మి టాకీస్ చౌరస్తా వరకు నిర్మించిన నాలుగు జంక్షన్ల ను బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిందిఅయితే వీటిని కుదించడం కోసం చేపట్టిన కూల్చివేతలను సరికాదన్నారు ప్రజలందరూ అన్ని గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలే ప్రేమ్ సాగర్ రావు కి బుద్ధి చెప్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పట్టణ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ సభ్యులందరూ పాల్గొనడం

## కిడ్నీ వ్యాదుల పట్ల అవగాహన కార్యక్రమము

కమాన్ పూర్ : సింగరేణి సంస్థ ఆర్జీ టుడివిజన్ ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఆదేశాల మేరకు ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా సెక్టార్ 3 డిస్పెంసరి నందు ఆరోగ్య అధికారిణి శ్రీమతి డా.పద్మ కిడ్నీ వ్యాదుల పట్ల అవగాహన కార్యక్రమము నిర్వహించారు. మన శరీరంలో అన్ని అవయవాల కన్నా కిడ్నీలు మూత్రపిండాలు అద్భుతమైనవి మనం సంపూర్ణమైన ఆరోగ్యంగా జీవించడానికి ఇది ఎంతో కీలకమైన పాత్ర వహిస్తాయి రక్తంలోని విష పదార్థాలను వ్యర్థ పదార్థాలను ఎక్కువగా ఉన్న నీటిని తొలగిస్తాయి. రక్తాన్ని ఫిల్టర్ చేయడమే కాక శుద్ధి చేస్తాయి. రక్తపోటును నియంత్రిస్తాయి ఎముకలు పటిష్టతను కాపాడుతాయి ఎర్ర రక్త కణాల తయారీలో ముఖ్యపాత్ర వహిస్తాయని డాక్టర్ పద్మ తెలిపారు. కిడ్నీలు సరిగ్గా పని చేయాలంటే నిత్యము వ్యాయామము రక్తపోటు గ్లూకోజులు నిలువలను స్థిరంగా ఉంచుకోవడం ఉప్పు వినియోగం తగ్గిస్తూ పొగాకు ఉత్పత్తుల వాడకూడదు. అలాగే రోజుకు 4 నుంచి 6 లీటర్ల నీళ్లు త్రాగాలి. నొప్పి నివారణ మందులు అధికంగా తీసుకోకుండా ఉండాలని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి నెలలో రెండవ గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం గా పాటించడం జరుగుతుందని వారు తెలిపారు ఈకార్యక్రమములో మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, సానిటరి ఇన్స్పెక్టర్ రామకోటి, వైద్య సిబ్బంది మరియు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రుణ పరిమితి పెంపుపై ఎస్పీకి పోలీసుల కృతజ్ఞతలు

ఏలూరు : పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ రుణ పరిమితి 3 లక్షల నుండి 5 లక్షల కు పెంచిన ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ కు ఏలూరు జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ పెంపుతో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి ఆర్థికంగా మరింత మద్దతు లభించనుంది. అత్యవసర అవసరాలు, పిల్లల విద్య, వైద్యం, గృహ అవసరాలు వంటి ఖర్చులకు ఇది ఉపయోగపడుతుంది అని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచిస్తూ, పోలీసు సిబ్బందికి ఆర్థిక భరోసా కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు.రుణ మంజూరుకు సంబంధించిన వివరాలకు తెలుసుకొనుటకు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.ఏలూరు జిల్లా ఏ ఆర్ డిఎస్పీ చంద్రశేఖర్ , ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ,ఆర్. ఐ పవన్ కుమార్ , పోలీస్ కోపరేటివ్ సెక్రెటరీ శ్రీనివాసరావు , శానం రమేష్ బాబు, శ్రీరామ్, మరియు సభ్యులు జిల్లా ఎస్పీని కలిశారు.

## రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ బహుముఖ ప్రజ్ఞాశాలి

తిరుపతి : సంగీత, సాహిత్య రంగాల్లో అపారమైన జ్ఞానం ఉన్న శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ బహుముఖ ప్రజ్ఞాశాలి అని శత అవధాని ఆముదాల మురళి కొనియాడారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, హిందూ ధార్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో ఉదయం శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ 46వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది.



## బోర్డు నామినేటెడ్ మెంబెర్ గా నర్మదా మల్లికార్జున్

### నిధులిస్తేనే ఫనులు సాగేది, బోర్ బిల్లు కట్టలేం. సీఈఓ మధుకర్ నాయక్

కంటోన్మెంట్: మార్చ్12: ప్రజాకలం ప్రతినిధి
కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయంలో కంటోన్మెంట్ బోర్డ్ అధ్యక్షుడు బిగేడియర్ ఎన్.వి నంజుదేశ్వర అధ్యక్షతన సాధారణ బోర్డ్ సమావేశానికి కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్.కంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి విజయవంశీ,విజయ్ కుమార్ బి నాయర్,మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే,నూతనంగా కంటోన్మెంట్ సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలిగా నియమించబడిన బానుక నర్మదా మల్లికార్జున్ ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్,కంటోన్మెంట్ బోర్డ్ సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలిగా బానుక నర్మద మల్లికార్జున్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం సాధారణ బోర్డ్ సమావేశంలో జరిగింది,వివిధ అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్ మాట్లాడుతూ బోర్ బిల్లులతో 60 లక్షల భారం పడుతుంది సీఈఓ మధుకర్ నాయక్ అన్నారు. కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సివిలియన్ సభ్యురాలుగా నర్మదా మల్లికార్జున్ పదవి బాధ్యతలు చేపట్టారు.2026 ఫిబ్రవరి వరకు ఈ పదవిలో కొనసాగుతారని బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ వెల్లడించారు.బోర్డు సమావేశంలో పలు ప్రజా సమస్యలను పరిష్కారం చేసేందుకు కమిటీ నిర్ణయం చేసింది. బోయిన్ పల్లి మార్కెట్ కు కావల్సిన తాగు నీళ్లు అందించేందుకు,ఒకటో వార్డ్ నేతాజీ స్కూల్ ప్రాంతంలో స్థానికంగా అర ఎకరం భూమి ఉంది.శిశు మందిర్ స్కూల్, ఫంక్షన్ హాల్ నిర్మాణం కు కోసం సూచనలు వచ్చాయని వాటిని పరిగణలోకి తీసుకుంటున్నామని వివరించారు.కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో ఎంపీ ఎమ్మెల్యేనిధులతో ఏర్పాటు చేసిన బోర్లు వాటికి చెల్లించాల్సిన బిల్లుల విషయమై సన్ దిగ్ధత చోటుచేసుకుంది. బోర్డుపై 60 లక్షల బిల్లు తప్పడం లేదని సీఈఓ మధుకర్ నాయక్ వెల్లడించారు.ఆ బిల్లులు స్థానిక ప్రజలు చెల్లించాలి లేదా ఎలక్ట్రిసిటీ విద్యుత్తు సంస్థలు మాఫీ చేస్తే బోర్డుపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసిన దుబ్బాక సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 12.
సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలంలోని ముబారస్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేసిన దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది విద్యార్థులు వ్యవసాయ కుటుంబాలకు చెందినవారే అని అన్నారు. ఈ సంవత్సరం విద్యార్థులు మంచి మార్కులు తీసుకురావాలని పదవ తరగతి అనేది జీవితంలో ఒక మైలురాయిగా భావించాలన్నారు. చదువు చెప్పిన గురువులకు, కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు యాదవరెడ్డి, యాదగిరి మాజీ ఎంపీటీసీలు తిరుపతి, దేవేందర్ బిఆర్ఎస్ నాయకులు న్యాలపల్లి లక్ష్మన్, వైకుంఠం, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థి దశ నుండే మంచి నడవడిక నేర్చుకోవాలి.

### - బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు అభినందన సభ
### - మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 12.
సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్య బోధనలు చేశారు. బోధనలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతుల ప్రజెంటేషన్ అందజేశారు. అలాగే పాఠశాలలో ఇంతకుముందు పనిచేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.
2024 అక్టోబర్ నెలలో ట్రాన్స్ఫర్ పై వెళ్లిన ఉపాధ్యాయులు కనకరాజు, రాజేంద్రప్రసాద్ విద్యార్థులకు స్టీల్ బాటిల్స్ ని అందజేశారు. గడియారంను పాఠశాలకు జ్ఞాపకంగా వారు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి నడవడిక నేర్చుకున్నట్లయితే భవిష్యత్ తరంలో అందరికీ ఆదర్శంగా ఉండడానికి అవకాశం ఉంటుంది అన్నారు. విద్యార్థులందరూ చదువులో మంచి నైపుణ్యాన్ని కనబరిచి స్థానించినట్లయితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలియజేశారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందీప్ విద్యార్థులను అభినందిస్తూ ఇంతకుముందు పనిచేసిన ఉపాధ్యాయులను గౌరవిస్తూ మీకు తప్పకుండా మంచి పేరు తెచ్చేలా విద్యార్థులు కృషి చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రవీణ్, అంగన్వాడి టీచర్ గాయత్రి, పంచాయతీ సెక్రెటరీ, పిల్లల తల్లిదండ్రులు, యువకులు, సిఆర్పి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## రాయపోల్ నూతన ఎమ్మార్వోను కలిసిన కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 12.
ప్రభుత్వం చేపట్టిన తహసిల్దార్ బదిలీలలో భాగంగా రాయపోల్ మండలం తహసిల్దార్ గా విధులు నిర్వహించిన దివ్య బదిలీపై కొమురవెల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భూసేకరణ విభాగంలోహావిధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రాయపోల్ నూతన తహసిల్దారుగా బదిలీపై వచ్చారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ శ్రీనివాస్ కు స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేసి రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తానన్నారు. అలాగే ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పై అధికారుల సహకారం తోటి పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. ఎలాంటి సమస్యలు పెండింగ్ లేకుండా భూముల రిజిస్ట్రేషన్, విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రైతులకు పట్టా పాసు పుస్తకాలు ఏలాంటి పనులన్నీ వెంట వెంటనే పూర్తి చేస్తామన్నారు. అనంతరం కార్యాలయ అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. రైతులకు ప్రజలకు జవాబుదారీ తనంగా ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాను ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ నాగరాజ్, సిబ్బంది అంబదాస్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కూడవెల్లి వాగులోకి మల్లన్నసాగర్ ద్వారా నీటిని విడుదల చేయండి

### ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్:12 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)
గజ్వేల్ మండలంతో పాటు దుబ్బాక నియోజకవర్గం,సిరిసిల్ల నియోజకవర్గం లోని పలు గ్రామాల రైతులకు వరప్రధాయని అయిన కూడవెల్లి



వాగులోకి వెంటనే నీటిని విడుదల చేయాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ కోరారు. కూడవెల్లి వాగు పరివాహక ప్రాంతం పొడవునా వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేయడం జరిగిందని అన్నారు. పంట పొట్టకొస్తున్న ఈ దశలో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుందని కావున నీళ్లకోసం రైతులు ఆశగా ఎదిరి చూస్తున్నారని అన్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా రైతులు కోరిన వెంటనే అప్పటికప్పుడు కొడకండ్ల వద్ద కాలువ తవ్వి కూడవెల్లి వాగులోకి నీళ్లు విడుదల చేయడం జరిగిందని అన్నారు.వాగులో నీళ్లు ఇంకిపోవడంతో వాగునీటి మీద ఆధారపడి పంట వేసుకున్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని అన్నారు.రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే అనుమతి ఇచ్చి వాగులోకి నీళ్లు విడుదల చేయాలని కోరారు. వాగులోకి నీళ్లు విడుదల చేయడం ద్వారా పరివాహక ప్రాంత రైతులకే కాకుండా అనేక గ్రామాల్లో భూగర్భ జలాలు కూడా రీఛార్జ్ అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. అధికారులు, మంత్రి చొరవ చూపి వెంటనే నీటిని విడుదల చేయాలని లేని పక్షంలో రైతంగం పక్షాన పోరాడతామని హెచ్చరించారు.

### హామీలు అమలు కావడంలో

## పూర్తి నిర్లక్ష్యం

### ప్రచారం తప్ప ఆచరణకు నోచుకోవడం లేదు
### సీపీఎం మండల కార్యదర్శి బుగ్గ రాములు

**ఇబ్రహీంపట్నం,మార్చి 12(ప్రజా కలం):**
ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దండుమైలారం గ్రామంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని ఉచిత బస్సు మినహా మిగతా హామీలు అమలు కావడంలో పూర్తి నిర్లక్ష్యం జరుగుతుందన్నారు. ఉచిత కరెంట్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని గ్యాస్ సబ్సిడీకి గ్యారెంటీ లేదన్నారు. భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనికి లింకు చేయడం సరైనది కాదన్నారు. నూతన రేషన్ కార్డులు, పింఛన్లు ఇస్తామని ప్రచారం తప్ప ఆచరణకు నోచుకోవడం లేదు. ఒకపక్క ఎండలతో పంటలు ఎండుతున్న ఇప్పటికీ రైతు భరోసా రైతులకు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రతి మహిళకు 2500 ఇస్తామన్న మహిళా సాధికారిక అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2007లో దండుమైలారంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 70 మందికి ఇంటి పట్టాలు ఇచ్చిన ఇప్పటికి ఇంటి స్థలం చూపించలేదని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వివరిస్తుందని అన్నారు. వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లింగస్వామి, కాకి రమేష్ పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్

కూకట్ పల్లి, మార్చి 12, ప్రజా కలం ప్రతినిధి:

కెపిహెచ్ బి కాలనీ ఆరో ఫేస్ లోని శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి వార్ల దేవాలయంలో బుధవారం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, మరియు శ్రీ దక్షిణామూర్తి వార్ల దివ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అఖిల భారత హనుమద్దీక్ష పీఠాధిపతులు దుర్గాప్రసాద్ వారి సమక్షంలో అత్యంత



వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన హెూమం, పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ ప్రతినిధులు విజయ్ కుమార్ చౌదరి , రామారావు, ప్రవీణ్ అప్పారావు, శివ చౌదరి, నలినికాంత్, రమణ, రజిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షుని సన్మానించిన భినమైన ప్రభాకర్

గజ్వేల్:12 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలో బుధవారం బిజెపి కార్యాలయంలో నూతనంగా



సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షునిగా ఎన్నికైన బైరి శంకర్ ముదిరాజ్ ను పిడిచేడ్ గ్రామ బిజెపి సీనియర్ నాయకులు బినమైన ప్రభాకర్ ఘనంగా శాలువాతో సన్మానించారు, పార్టీ కోసం పనిచేసే కార్యకర్తకు భవిష్యత్తులో పార్టీ గుర్తిస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ మాట్లాడుతూ రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు కర్రే బాల కోటి, కర్ణాకర్, లక్ష్మి నారాయణ, బారు అరవింద్,బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి...

## - కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి మురళి

ఎల్లారెడ్డి మార్చ్ 12 ప్రజా కలం ప్రతినిధి : రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి మురళి అన్నారు. జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారిగా ఎల్లారెడ్డికి వచ్చిన ఆయన బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. రానున్న వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ప్రజలకు, పశువులకు తాగునీటి ఎద్దడి ఏర్పడ కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో ఇంటి పన్ను, కుళాయి పన్నులను పూర్తి స్థాయిలో వసూలు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల పరిధిలోని 31 గ్రామ పంచాయతీలలో ఇప్పటికే దాదాపు 90% పైగా పన్నులు వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. మిగతా గ్రామాల్లో ఈ నెలాఖరులోపు లక్ష్యాన్ని చేరుకుంటా మన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎల్ఆర్ఎస్ పై గ్రామాల్లోని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఎల్ఆర్ఎస్ కు సంబంధించి మండల వ్యాప్తంగా కేవలం ఒకే ఒక దరఖాస్తు వచ్చిందని ఆయన తెలిపారు. అంతకు ముందు డిపిఓ మురళిని స్థానిక డిఎల్పిఓ సురేందర్, ఇంచార్జ్ ఎంపీడీవో ప్రకాష్ లు పుష్ప గుచ్చమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు శంకర్, స్వప్న, సవిత, రాజు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.







# ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్స్ ఫలితాలు ఆపాలని రెండవ రోజు నిరసన దీక్షలు

యాచారం, మార్చ్ 12 (ప్రజా కలం)

ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్1,2,3 అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఆర్పిఎస్,ఎమ్ఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో యాచార మండల కేంద్రంలో రెండవ రోజు ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మూలి మహేష్ అధ్యక్షతన మంగళవారం నిరసన రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మూలి మహేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1,గ్రూప్ 2,గ్రూప్ 3 లతో పాటు అన్ని రకాల పలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్షలు చేపట్టామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మాజీ జిల్లా కార్యదర్శి బోడ అబ్బయ్య,మండల ఉపాధ్యక్షుడు మంద లింగం,అధికారి ప్రతినిధి మస్కు యాదగిరి,మాజీ మండల అధ్యక్షుడు జోగు అంజయ్య,తమలోని గూడ గ్రామ శాఖ అధ్యక్షుడు మస్కు మహేష్ కుమార్,కంబాలపల్లి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితురాలి అరెస్టు

## - రెండు తులాల గుండ్లు, పదివేల నగదు స్వాధీనం
## - ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్



ఎల్లారెడ్డి మార్చ్ 12 ప్రజా కలం ప్రతినిధి : ఓ వృద్ధురాలికి మాయ మాటలు చెప్పి ఆమె మెడలో ఉన్న బంగారు నగలు చోరీ చేసిన కేసులో మహిళను అరెస్టు చేసినట్లు ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చోరీ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన దుంపల కాశవ్వ (69) గత ఆదివారం పట్టణంలోని వారాంతపు సంతకు వెళ్లి తిరిగి వస్తుంది. ఇదే సమయంలో ఆమెతో పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన కర్రె బోయిన ఏసవ్వ (34) అనే నిందితురాలు మాటలు కలిపి ప్రధాన రహదారి మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు నడుచుకుంటూ వస్తున్నారు. చర్చ్ గేట్ వద్దకు రాగానే సదరు నేరస్థురాలు వృద్ధురాలు కాశవ్వకు చర్చ్ గేట్ గుండా వెళ్తే దేవుని పల్లికి తొందరగా వెళ్ళొచ్చని అటువైపు తీసుకెళ్లింది. అనంతరం తన వెంట తెచ్చుకున్న కారం కళ్ళల్లో చల్లి వృద్ధురాలిపై ఉన్న రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడు, రెండు తులాల గుండ్లు చోరీ చేసి అక్కడి నుండి పరారయ్యింది. అనంతరం ఆ నగలను పెద్ద శంకరంపేటలోని ఓ నగల వ్యాపారికి విక్రయించింది. సదరు వ్యాపారి నేరస్థురాలికి పదివేల రూపాయల నగదు బయానగా ఇచ్చి మిగతా డబ్బులను వారం రోజుల తర్వాత ఇస్తానని తెలిపాడు.

అనంతరం విషయం తెలుసుకున్న వృద్ధురాలు కాశవ్వ కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో బంగారం నగలు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేశారు. అనంతరం విచారణ ప్రారంభించిన పోలీసులు పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఆధారంగా నిందితురాలైన ఏసవ్వ ను గుర్తించారు. ఈ క్రమంలో ఆమెను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి, ఆమె వద్ద నుండి రెండు తులాల బంగారు గుండ్లు, 10 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసును చాకచక్యంగా చేదించిన ఎస్ఐ మహేష్, పోలీస్ సిబ్బందిని సిఐ రవీందర్ నాయక్ అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేరాల నివారణ కోసం వ్యాపారస్తులు ప్రజలు తమ ఇళ్లలో, వ్యాపార సముదాయాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గంగారెడ్డి, పోలీసు సిబ్బంది అనిల్ గౌడ్, అర్చన లు పాల్గొన్నారు.

# అనాధ శిశుకు జీవిత బీమా ఉద్యోగుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజా కలం ప్రతినిధి మార్చి 12 సంగారెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జీవిత బీమా శాఖ సిబ్బంది స్థానిక మహిళా ప్రాంగణం లోని శిశుగృహాకు చిన్న పిల్లల కోసం పాలపొడి డబ్బాలు, డైపర్స్,



రెండు బియ్యం బస్తాలు మొదలగు సామాగ్రిని అందజేశారు. బ్రాంచ్ మేనేజర్ మారుతి రావు మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంతమంచి సేవా కార్యక్రమాన్ని సిబ్బంది చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీ సతీష్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పుల్లూరి ప్రకాష్ మాట్లాడుతూ జీవిత బీమా ఉద్యోగులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని మహిళా సిబ్బంది చాలా సేవాభావంతో ఉంటారని తెలిపారు., ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సతీష్, గోపాల్ రెడ్డి, రాజారాం రెడ్డి,మహిళా సిబ్బంది సాయి జ్యోతి, అరవింద, నమిత త్రిపాఠి, సుమ, లావణ్య, గీత, అంజలి, కబిత మాజీ, మొదలగువారు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ - పెద్దిరాజుల కళ్యాణ మహెూత్సవం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 12.

రాయపోల్ మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో పెద్దమ్మ-పెద్దిరాజుల కళ్యాణ మహెూత్సవం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం పెద్దమ్మ - పెద్దిరాజుల వివాహం



జరిపించారు. అంతకుముందుహెూ శతాధియుక్త, మహా బలాభిషేకం, అమ్మవారికి దుర్బలి, విశ్వరూప సందర్శనం, మహా పూర్ణాహుతి వంటి కార్యక్రమాలను వేద పండితులతో ఛాత్రోయుక్తంగా అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహెూత్సవానికి తొగుట సిఐ షేక్ లతీఫ్, రాయపోలు ఎస్ఐ రఘుపతి పాల్గొని అమ్మవారి ప్రత్యేక దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి గ్రామస్తులు బోనాలు ఊరేగింపుతో సమర్పించారు. గురువారం పోతరాజులు వీరంగం, గావు వంటి కార్యక్రమాలు శివసత్తుల ఆటపాటలతో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం అధ్యక్షులు బాకీ మల్లేశం, సభ్యులు డాక్టర్ జంగా శ్రీనివాస్, జంగా చంద్రం, జానీ, అంజయ్య, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చేసే వరకు

## - గ్రూప్స్ పరీక్షా ఫలితాల ప్రకటనను నిలిపివేయాలి
## - నిరసన దీక్షల్లో ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్




ఎల్లారెడ్డి మార్చి 12 ప్రజా కలం ప్రతినిధి : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం వచ్చేవరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టకూడ దని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంతి పద్మారావు మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు గల తెలంగాణ తల్లి ప్రాంగణంలో జరిగిన నిరసన దీక్షలో ఆయన ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆయన నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు శాసన సభలో మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్ష ఫలితాల ప్రకటనను నిలిపి వేయాలన్నారు. ఒకవైపు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం తెస్తామని ప్రకటిస్తూనే మరోవైపు చట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయడం అంటే మాదిగలకు ద్రోహం చేయడమే అని అన్నారు. వీరి నిరసన దీక్షలకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆదిమూలం సతీష్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలిపి నిరసన దీక్షలో కూర్చున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంతి పద్మారావు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామగల్ల శివనందు మాదిగ, మండల ఉపాధ్యక్షులు మానయ్య మాదిగ, సీనియర్ నాయకులు తాబేలు మాదిగ, పౌలు మాదిగ, యాదగిరి మాదిగ, సంతోష్ మాదిగ, కిష్టయ్య మాదిగ, ప్రభాకర్ మాదిగ, యాదయ్య మాదిగ, యాదగిరి మాదిగ, గంగారాం మాదిగ, ఆగమయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# ఆదర్శ మహిళా అవార్డు గ్రహీతకు సన్మానించిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

గజ్వేల్ నియోజకవర్గం:12 మార్చ్ 2025( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ ముదిరాజ్ సంఘం మండల మహిళా అధ్యక్షురాలు కొన్నే జయమ్మ ముదిరాజ్ ని రాష్ట్ర ఆదర్శ మహిళ అవార్డు వచ్చిన సందర్భంగా బీసీ సెల్ మర్కుక్ మండల అధ్యక్షులు ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజు గారు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు ముదిరాజ్, మండల ఉపాధ్యక్షుడు రొయ్యల కర్ణాకర్ ముదిరాజ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల బాలకిషన్ ముదిరాజ్, మరియు ప్రభాకర్ వెంకటేశులు పాల్గొన్నారు



## వర్సిటీల అభివృద్ధికి ఐదు వేల కోట్లు కేటాయించాలి: యుఎస్ఎఫ్ఐ



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) రాష్ట్రంలో 15 యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ అన్నారు. యూనివర్సిటీలా అభివృద్ధికి బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని ఒక పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యూనివర్సిటీలో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లతోపాటు బోధ నేతర సిబ్బంది పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని కాంట్రాక్ట్ లెక్చలేర్లను సుదీర్ఘకాలం కొనసాగిస్తున్నారని తెలిపారు. ల్యాబ్ పరికరాలు, హాస్టల్స్, మెస్, స్పోర్ట్స్, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను ఎదుర్కొంటున్నారని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు కేటాయించాలన్నారు. ప్రతి పీహెచ్డీ విద్యార్థికి నెలకి 25000 ఫెలోషిప్ అందించాలని కోరారు. అదేవిధంగా స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## సమస్యల పరిష్కారానికి ముందుంటా: భరత సింహారెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి లక్ష్మి గంగా ఎంక్లేవ్ లో కాలనీ వాసులు డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని తెలపడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించి కాలనీలో ఉన్న సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి కోరారు. సమస్యలు పరిష్కరించడంలో ముందుంటారని స్థానికులకు భరోసా ఇచ్చారు. డ్రైనేజ్ సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కె.హరిదాస్, కె.సతీష్, కె.కృష్ణ, కె.శ్రీనివాస్, రమణా రెడ్డి, వేణుగోపాల్, ఏ.వి.ఎన్ రెడ్డి, ఉస్సేన్, వెంకట్, రోసెన్,రాయిడు, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యలపై సమీక్ష సమావేశం

### వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో శేఖర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి మార్చ్ 12, (ప్రజాకలం ప్రతినిధి)

మండలంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో శేఖర్ రెడ్డి అన్నారు పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో




కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలపై చర్చించారు. ఎల్ఆర్ఎస్ ఇందిరమ్మ ఇండ్లు ఉపాధి హామీ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమణి, ఎంపీడీవో భాస్కర్ , ఇంచార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఆర్ డబ్ల్యుఎస్ డిప్యూటీ ఈ ఈ దిన్ దయాల్ , మండల అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు ప్రారంభం

భూదాన్ పోచంపల్లి మార్చ్12 ,(ప్రజా కలం ప్రతినిధి )

మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిగిన కొన్ని అనివార్య కారణాలవల్ల పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నక్క శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాల కుర్ల ఉపేందర్ గౌడ్ , పాలకుర్ల ఆగయ్య, పిట్ట శ్రీనివాస్ రెడ్డి ,గుండ్ల శ్రీరాములు ,గంగిరెడ్డి జంగారెడ్డి, పున్న నరేష్ కుమార్ ,నవీన్ కుమార్, శాపాక స్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






# మెహర్ నగర్ గ్రామానికి బస్, బ్రిడ్జి సౌకర్యం కల్పించాలి.

## - సిపిఎం మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి

**భూదాన్ పోచంపల్లి మార్చ్ 12, (ప్రజా కలం ప్రతినిధి)**

మండల పరిధిలోని మెహర్ నగర్ నుండి పోచంపల్లికి వచ్చే దారిలో బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని అదేవిధంగా గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని మెహర్ నగర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అకాల వర్షాల కారణంగా నీటి ప్రవాహం ఎక్కువగా రావడం వల్ల రోడ్డు మొత్తం కొట్టుకుపోయే గ్రామానికి వెళ్లేందుకు వీలు లేకుండా మూసివంతం వద్ద రోడ్డు మొత్తం కొట్టుకుపోయిందని గ్రామా ప్రజలకు వెళ్లేందుకు చిన్నేరు మీదుగా గ్రామానికి వెళ్లేందుకు వీలులేదని దానివల్ల గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ సుమారు పది కిలోమీటర్లు తిరిగి గ్రామానికి వెళ్ళవలసి వస్తుందని గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వంతెన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయగా తాత్కాలికమ్మతుల కోసం మట్టిని పోసి గత ప్రభుత్వం చేతులు దులుపుకున్నటువంటి పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికీ వర్షం వస్తే నీటి ప్రవాహం ఎక్కువైతే గ్రామానికి వెళ్లకుండా ఇబ్బంది జరుగుతుందని ఒక గ్రామానికి వెళ్లాలంటే 10 కిలోమీటర్లు తిరిగి వెళ్ళవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా జలాల్పురం గ్రామం నుండి మహానటి గ్రామం వరకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టి వంతెన నిర్మాణాన్ని చేయాలని వారు డిమాండ్ చేశారు కనీసం మండల కేంద్రానికి విద్యను అభ్యసించిన కోసం వచ్చే విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయం అయినటువంటి బస్సు సౌకర్యం లేక ఆ గ్రామం నుండి పోచంపల్లి మండల కేంద్రానికి వచ్చే విద్యను అభ్యసించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం హైదరాబాద్కు కూత వీటి దూరంలో ఉన్న ప్రాంతం పోచంపల్లి ప్రాంతం కనీసం ఆ గ్రామం నుండి నిత్యం విద్యను పోషించడం కోసం ఉపాధి కోసం అనేకమంది గ్రామస్తులు హైదరాబాద్కు ఉపాధి కోసం వెళ్లడం జరుగుతుంది వారికి కనీస బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతూ నడుచుకుంటూ వచ్చి వేరే గ్రామంలో బస్సు కు వెళ్లవలసి వస్తుంది. అందుకే సంబంధిత అధికారులు స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామని వారు హెచ్చరించారు వెంటనే గ్రామానికి బ్రిడ్జి నిర్మాణాన్ని బస్సు సౌకర్యాన్ని కల్పించకపోతే గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, కార్యదర్శి కోటా అశోక్ ,నాయకులు కోట రమేషు, బుగ్గ లక్ష్మయ్య ,వడ్డే పల్లి యాదగిరి, కోట బిక్షపతి, భూపాలు, నరసింహ, రాములు, రైతులు పాల్గొన్నారు.

## 2 వరోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

### మాదిగలకు నమ్మక ద్రోహం చేస్తున్న సి ఎం రేవంత్ రెడ్డి ఖబర్దార్ తగిన గుణపాఠం తప్పదు

సంగారెడ్డి మార్చి 12 మార్చి 12 (ప్రజా కలం ప్రతినిధి)

ఎం ఆర్ పి ఎస్ అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో 2వరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రం లో ఉద్యోగ నియామకాల ఫలితాలు, నియామకాలను ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయ్యేంతవరకు నిలిపివేయాలని జరుగున నిరసన దీక్షలు ఎం ఆర్ పి ఎస్ జిన్నారం మండల్ ఇంచార్జి మెల్లి నవీన్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమనికి ముఖ్య అతిదిగా జిల్లా అధ్యక్షులు బుచ్చేంద్ర మాదిగ పాల్గొన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ ....మాదిగ లకు అసంబ్లీ సాక్షి గా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని తుంగలో తొక్కుతూ గ్రూప్ 1, గ్రూప్ 2, ఫలితాలు విడుదల చేయడం మాదిగలకు నమ్మకద్రోహం చేయడమే, మాటకు కట్టుబడని సీఎం మాదిగలతో పెట్టుకోవద్దు, తగిన గుణపాఠం తప్పదు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతను పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ ఫలితాలు విడుదల చేసి నియమకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మరో యుద్ధానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో సడక్ల కృష్ణ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు గంధ గళ్ళ వీరయ్య మాదిగ ఎం




ఎస్ పి జిల్లా గౌరవ అధ్యక్షులు ముత్తరగల్ల రాజు మాదిగ ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి,, దేవరంపల్లి అశోక్ మాదిగ ఎం జె ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్, కొంగేరి కృష్ణ మాదిగ పటాన్చెరు నియోజకవర్గం, గంగేరి శ్రీనివాస్ మాదిగ సీనియర్ నాయకులు, కందుకూరు యేసయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అమీన్పూర్ మండలం, బక్కల్లో మల్లేశం మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో వ్యక్తి మృతదేహం లభ్యం

శామీర్ పేట / మార్చి 12 ( ప్రజా కలం ప్రతినిధి):

ఓ వ్యక్తి మృతదేహం శామీర్ పేట చెరువులో లభ్యమైన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బుధవారం సాయంత్రం 6 గంటలకి శామీర్ పేట చెరువులో



ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది నీటిపై తేలియాడుతున్నాడని పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే శామీర్ పేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించగా బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీ కి చెందిన భీమనాతి రాజ శివకుమార్ (37) గా గుర్తించారు. ఈ యొక్క వ్యక్తి ఈ నెల 8న డ్యూటీ కి వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో మరుసటి రోజు అతని భార్య లక్ష్మి దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు కింద నమోదు చేశారు. కాగా ఆర్థిక ఇబ్బందుల తో చెరువులో పడి ఆత్మహత్య చేసుకోవచ్చని శామీర్ పేట పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మూడు చింతలపల్లి మండలంలో అర్ధరాత్రి

# జోరుగా మట్టి మాఫియా









శామీర్ పేట / మార్చి 13 ( ప్రజా కలం ప్రతినిధి ) :

మేడ్చల్ జిల్లా, మూడుచింతలపల్లి మండల చుట్టుపక్కల గ్రామాల పరిధిలో మట్టి దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోంది. సహజంగా ఆవరించి ఉన్న గుట్టలను మట్టి మాఫియా తవ్వి తరలించుకపోతోంది. దీంతో మండల కేంద్రం చుట్టుపక్కల ఉన్న పెద్ద పెద్ద గుట్టలు తరిగిపోయి కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. రాత్రి సమయంలో నిత్యం మట్టిని తరలిస్తున్నా, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జేసీబీ, టిప్పర్ యజమానులు మామూళ్లతో అధికారులను మచ్చిక చేసుకోవడంతో కళ్ల ముందు గుట్టలు కరిగిపోతున్నా తమకేమీ పట్టనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. మండలంలో మట్టి దోపిడీ మూడు జేసీబీలు, ఆరు టిప్పర్లు అన్న చందంగా కొనసాగుతోంది. జేసీబీ, టిప్పర్ యజమానులు ముఠాగా ఏర్పడి గుట్టలను మాయం చేస్తున్నారు. జేసీబీలతో ఇష్టానుసారంగా గుట్టలను తవ్వి విలువైన మొరం మట్టిని టిప్పర్ ల ద్వారా రియల్ ఎస్టేట్ వెంచర్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ముఠాలో కొందరు కింది స్థాయి అధికారులు ఉండటంతో వీరి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండాపోతుంది.

బలంగా మాఫియా నెట్‌వర్క్..

మట్టి దోపిడీకి పాల్పడుతున్న మాఫియా తమ నెట్ వర్క్ ను బలంగా తయారు చేసుకున్నారు. ఎవరికి అనుమానం రాకుండా ఉండాలని రోజు ఒక గుట్ట దగ్గర నుంచి మట్టిని తరలిస్తూ ఎవరైనా అధికారులు గానీ, విలేకరులు గాని అటువైపు వస్తే వెంటనే తమ అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకొని అప్రమత్తం అవుతున్నారు. ఎవరైనా కొత్తవారు గాని, పాత్రికేయులు గాని మట్టి తవ్వే దగ్గరికి వస్తే వారిని మాటల్లో పెట్టి తప్పు దోవ పట్టిస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టి దోపిడికి పాల్పడుతున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా మండల పరిధిలోని లింగాపూర్ తండా రెవిన్యూ పరిధి (శిల్పా వెంచర్) సమీపంలో ఉన్న గుట్టలను సైతం తవ్వి మట్టిని తరలించుకెళ్తున్నారు. ఈ తతంగం నిత్యం కళ్ళముందే జరుగుతున్నా, గుట్టలన్నీ కరిగిపోతున్న సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మట్టి దోపిడీపై పాత్రికేయులు అధికారులను వివరణ కోరినప్పుడు మాత్రం వారి హెచ్చరికలతో మట్టి మాఫియా రెండు రోజులు తరలింపు పనులకు బ్రేక్ చేస్తున్నారు. ఆ తర్వాత మళ్లీ యధావిధిగా తవ్వుకుపోతున్నారు. తవ్వకాలు జరిపిన మట్టి మాఫియా తాజాగా మంగళవారం రాత్రి మళ్లీ గుట్ట పై తవ్వకాలు చేపట్టారు.

మట్టి మాఫియా మీడియా వారిని పలు రకాలుగా మచ్చిక చేసుకొని వార్తలు రాయకుండా చూసుకుంటున్నారని, అందుకే మట్టి దోపిడిపై చాలా వరకు మీడియాలో వార్తలు రావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండలంలో మట్టి దోపిడీని అరికట్టి సహజ వనరులను కాపాడడానికి జిల్లా కలెక్టర్ చొరవ చూపి కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

# విజయవంతంగా ముగిసిన అంతర్ జిల్లాల యువ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 12:

కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర మరియు మేర యువ



భారత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే అంతర్ జిల్లాల యువ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లి లో గల ఎస్బిఐ ట్రైనింగ్ సెంటర్లో విజయవంతంగా పూర్తయింది. హైదరాబాద్ జిల్లాకు చెందిన ఎంపిక చేయబడిన 30 మంది యువతీ యువకుల బృందము ఐదు రోజులపాటు నిజామాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని చారిత్రాత్మక ప్రదేశాలు మరియు కర్మాగారాలు ఇతర దర్శనీయ స్థలాలను సందర్శించి అక్కడి పరిస్థితులను వివరాలను అధ్యయనం చేశారు. మార్చి 8వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం మానసిక శారీరక శిక్షణ కార్యక్రమాలతో పాటు నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలోని ప్రఖ్యాత దర్శనీయ స్థలాల సందర్శన మరియు నిజామాబాద్ నగరంలోని పలు వ్యవసాయ క్షేత్రాల సందర్శన, చివరగా వ్యక్తిత్వ వికాస నిపుణులు మరియు నాయకత్వ నేర్పు శిక్షణ కార్యక్రమాల నిర్వహణతో పూర్తయింది. బుధవారం కార్యక్రమం యొక్క చివరి రోజు కావడంతో పాల్గొన్న యువతీ యువకులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారిని శ్కైలి బెల్లాల్, ఎస్బిఐ శిక్షణ సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు మహేష్, ఇతర ప్రభుత్వ అధికారులు మరియు నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)మార్చ్ 12:

మూడు టన్నుల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు సిసిఎస్ ఏసిపి నాగేంద్ర చారి బుధవారం తెలిపారు. సిసిఎస్ ఏసిపి నాగేంద్ర చారి తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సిసిఎస్ నాగేంద్ర చారి, తమ సిబ్బంది కలిసి కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గాంధీ నగర్ లో పిడిఎస్ తో ఉన్న మహేంద్ర గూడ్స్ కారియార్ వాహనంపై రైడ్ చేశారు. సుమారు మూడు టన్నుల వీడియోస్ రైస్ పట్టుకోవడం జరిగిందని తెలిపారు దీని విలువ లక్ష వరకు ఉంటుందన్నారు. అనంతరం కమ్మర్ పల్లి ఎస్హెచ్ఓకు అప్పగించామన్నారు.




# ట్రస్మా ఆధ్వర్యంలో డీఈఓ కు మెమోరాండం అందజేత

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 12 :

ఆర్మూర్ నందిపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఎస్ ఎస్ ఆర్ విద్యా సంస్థ నిబంధనలకు విరుద్ధంగా బిల్డింగ్ నిర్మాణం పూర్తికాకుండానే వచ్చే విద్యా సంవత్సరం



కొరకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించడం జరిగింది అని ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాస నిత్యానందం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా సంవత్సరం పూర్తికాకుండానే వివిధ పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ల నియామకం చేపట్టడం జరిగింది అని, నందిపేట్ , డొంకేశ్వర్ ఉమ్మడి మండలాలకు చెందిన అన్ని పాఠశాలలకు సంబంధించిన కరెస్పాండెంట్లు జిల్లా కేంద్రంలో డిఇఓ అశోక్ కుమార్ మెమొరండం అందజేసి అట్టి పాఠశాలపై తక్షణమే చర్య తీసుకోవాలని కోరినారు. డిఇఓ స్పందించి అట్టి పాఠశాలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలా అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ నరసింహారావు జిల్లా సెక్రెటరీ గోజూరి అరుణ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పండ్ల రమేష్, ట్రస్మా నందిపేట మండల అధ్యక్షులు చుక్కబొట్ల దేవన్న, నందిపేట మండల జనరల్ సెక్రెటరీ సన్నీ నందిపేట్ డొంకేశ్వర్ మండలాలకు చెందిన అన్ని పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డిజిటల్ తరగతులు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)మార్చ్ 12 :

కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్ బుధవారం తెలిపారు. విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు స్మార్ట్ టీవీ ద్వారా బోధిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ తరగతుల నిర్వహణ వల్ల విద్యార్థులు సులభంగా నేర్చుకుని దీర్ఘకాలం గుర్తుంచుకుంటా రన్నారు. తెలుగు, ఆంగ్లం, గణితం పాఠాలను డిజిటల్ తరగతుల ద్వారా చెప్పడం వల్ల విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరుగుతుందన్నారు. డిజిటల్ తరగతుల వల్ల పాఠశాలల్లో బడి మానేసే పిల్లల సంఖ్యను తగ్గించేందుకు ఆస్కారం ఉంటుందని వివరించారు. డిజిటల్ తరగతులు నిర్వహణ వల్ల విద్యార్థులు కూడా సంతోషం వ్యక్తం చేశారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాసం శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్ జిల్లా రవాణా కార్యాలయంపై ఏసీబీ దాడులు..

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)మార్చ్ 12:

నిజామాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయం పై నిజామాబాద్ ఏసిబి అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. రవాణా శాఖ కార్యాలయంలో జరిగిన తనిఖీలపై నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ..సోదాల సమయంలో నిజామాబాద్ జిల్లా రవాణా




కార్యాలయంలో ఏజెంట్ అయిన ఎండి. ఖలీల్ వద్ద లెక్కలోకి రాని రూ. 27,000/-నగదు లభించగా ఆ మొత్తాన్ని అతని నుండి స్వాధీనం చేసుకున్నారు. లెక్కలోకి రాని మొత్తంతో పాటు, అతని వద్ద (14) మోటార్ సైకిళ్ల అసలు ఆర్సీలు, (3) అసలు డ్రైవింగ్ లైసెన్స్లు ఉన్నాయి. వీటిని తనిఖీ చేస్తున్నామన్నారు. పరిశీలనల సమయంలో చాలా దరఖాస్తులకు కొంత కోడ్ ఉంది, అవి ధృవీకరించబడుతున్నాయి, అనేక అక్రమాలు కూడా తెలుసుకున్నామన్నారు. అవసరమైన చర్యలు తీసుకోవడానికి తప్పు చేసిన అధికారులపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు.

1064 (టోల్ ఫ్రీ నంబర్) కు కాల్ చేయండి. ఏ సి బి డి ఎస్ పి శేఖర్ గౌడ్ ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ఏసీబీ యొక్క టోల్ ఫ్రీ నంబర్ను, అంటే 1064ను సంప్రదించాలని అభ్యర్థించారు. ఏసిబి తెలంగాణను సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లు వాట్సాప్ నంబర్ (9440446106), ఫేస్బుక్ (తెలంగాణ ఏసీబీ), ఎక్స్ /గతంలో ట్విట్టర్ (ఏతెలంగాణ ఏసీబీ) ద్వారా కూడా సంప్రదించవచ్చు. ఫిర్యాదుదారు/బాధితుడి పేరు వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.




# రంజాన్ మాసం లో హొటల్ మరియు దుకాణాలు తెరిచి ఉండడానికి అనుమతి ఇవ్వాలి :

నిజామాబాద్ జిల్లా (ప్రతినిధి)
ముదస్సర్ అలీ మార్చ్ 12 (ప్రజా కలం)

రంజాన్ సందర్భంగా రాత్రిపూట హొటళ్లు, దుకాణాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నిజామాబాద్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు నిజామాబాద్ ఏసీపీని కలిసి 24 గంటలూ దుకాణాలు, హొటళ్లు తెరిచి ఉంచేందుకు అనుమతిస్తూ ప్రభుత్వ జీవో జారీ చేశారు. అదే సమయంలో, మహ్మద్ అలీ షబ్బీర్ సాహబ్ (తెలంగాణ ప్రభుత్వ సలహాదారు) కూడా పోలీసు కమిషనర్ మరియు ACP తో ఫోన్లో మాట్లాడారు, ACP సాహబ్ ఎప్పటి నుంచో అన్ని పోలీస్ స్టేషన్లకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ ఎంఏ ఫహీం సాహబ్, మాజీ కార్పొరేటర్ ఖుద్దూస్ సాహబ్, సీనియర్ నాయకులు పాపాఖాన్ సాహబ్, నజీబ్ అలీ సాహబ్, సుమీర్ అహ్మద్ సాహబ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి సేవలో లోక పాండు దేవిక దంపతులు

## శ్రీగిరి సంకల్ప సిద్ధి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న లోక పాండు దేవిక దంపతులు

యాదగిరిగుట్ట , మార్చి 12 ( ప్రజా కలం ప్రతినిధి)

రాజపేట మండలం రేణిగుంట శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బుధవారం రఘునాథపురం వాసులు, దాత లోక పాండు దేవిక దంపతులు దర్శించుకుని శ్రీస్వామి వారికి అమ్మవార్లకు అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు మనోజ్ కుమార్ ఆచార్యులు లోక పాండు దేవిక పుణ్య దంపతులను శ్రీ స్వామి వారి శేష వస్త్రం గజమాలతో సత్కరించి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం శ్రీ స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా లోక పాండు దేవిక దంపతులు దేవస్థానం కు ప్రసాదం డొప్పలు బ్యాగును సమర్పణ చేశారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు కుంభాల ఎల్లారెడ్డి అభినందించారు.






# అన్ని రంగాలలో మహిళలు రాణించాలి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 12:

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా జడ్జి సునీత కుంచాల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి సునీత కుంచాల విచ్చేయగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పద్మావతి, అదనపు. కలెక్టర్ అంకిత్, అదనపు డీసీపీ బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ, సమాజంలో సగభాగం అయిన మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతూ అద్భుతాలు సాధించాలని ఆకాంక్షించారు. మహిళలు ఏ విషయంలోనూ తక్కువ కాదని, అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా పోటీపడాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రతి మహిళ విద్య, క్రీడలు, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో అభివృద్ధిని సాధించాలని అభిలషించారు. మహిళలు తమ హక్కులను, బాధ్యతలను గుర్తెరిగి వాటిని కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. అప్పుడే సమాజంలో సముచిత గౌరవం, గుర్తింపు లభిస్తుందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు, వివిధ సంస్థల వారు అందిస్తున్న తోడ్పాటును పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధి దిశగా అడుగులు ముందుకు వేయాలని సూచించారు. వేధింపులకు, అన్యాయాలకు గురైన సందర్భాలలో న్యాయం కోసం పోరాడాలని అన్నారు. జిల్లా స్థాయిలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలందించిన మహిళలకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి రసూల్ బీ, మహిళా కమిషన్ మెంబర్ సూదం లక్ష్మీ, డి.యం.హెచ్.ఓ రాజశ్రీ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి స్రవంతి, డాక్టర్ ప్రతిమారాజ్, రిటైర్డ్ డీడబ్ల్యూవో సరళ, సి డి పి వోలు, సూపర్ వైజర్లు , అంగన్వాడీ టీచర్లు గ్రామీణాభివృద్ధి శాఖ ఏ పి యంలు, సి సిలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తున్న రేణికుంట రైతులు, అఖిలపక్షం

**-మురికి నీటిని పొలాలకు తరలించుకుంటున్న దృశ్యం.....**

**-ఉదయం పెద్దమనుషులు.. రాత్రిపూట దొంగలు.....**

**-రేణిగుంట, బేగంపేట వాగు నుండి అక్రమ ఇసుక తరలిస్తూ చలామణి.....**

**-అడుగంటిన భూగర్భ జలాలు మురికి నీదే పంటలకు జీవం......**

యాదగిరిగుట్ట, మార్చి 12 ( ప్రజా కలం ప్రతినిధి)

రాజపేట మండలం రేణిగుంట బేగంపేట గ్రామాల వాగు నుండి అక్రమంగా ఇసుక తరలింపు మాఫియా ఉదయం పెద్దమనుషులుగాను రాత్రిపూట దొంగలుగాను చలామణి అవుతున్నారు. వివిధ పార్టీలను అడ్డం పెట్టుకొని అడ్డగోలు ఇసుక రవాణా ఇతర మండలాలు ఇతర జిల్లాలకు నిరంతరం చేస్తూనే ఉన్నారు. అటు పోలీసులు ఎటు రెవెన్యూ అధికారుల కల్లుగప్పి, మాయమాటలు చెప్పి లక్షలు గడిస్తున్నారు. వాగులో నీరు ప్రవహిస్తున్నప్పటికీ అవేవీ వారికి అడ్డు కావడం లేదు. జెసిబి సాయంతో ఇసుకను ప్రత్యేక దారులు వేసుకొని, అడ్డు వచ్చిన వారెవరైనా వారిని బెదిరించి ఇసుక అక్రమ వ్యాపారం కొనసాగిస్తూనే ఉన్నారు. కొందరు పెద్దమనుషులుగా చెప్పుకుంటూ ఇసుక రవాణా కోసం ప్రత్యేకంగా ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. అక్రమ ఇసుక వ్యాపారంపై ప్రశ్నించిన వారిని, విమర్శించిన వారిని కొందరు వ్యక్తులు బెదిరించడం, చంపేస్తానని హెచ్చరించడం వరకు వారి నిర్వాకం వెళ్ళింది. అక్రమ ఇసుక వ్యాపారస్తుల మాఫియా సామ్రాజ్యం రోజు రోజుకు విస్తరిస్తూ అవసరమైతే సన్న ఇసుకను కూడా జాలి పట్టి 7000 రూపాయలకు ట్రాక్టర్ చొప్పున డెలివరీ చేస్తున్నారు. మామూలు ఇసుక 4000 రూపాయలు వసూలు చేస్తూ అక్రమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగిస్తున్నారు. రైతులు అఖిలపక్ష నాయకులు ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ అక్రమ ఇసుక రవాణా ఆగడం లేదు. ఫిర్యాదుల చేసిన వారిపై ఇసుక రవాణా దొంగలు బెదిరింపులు, బ్లాక్



మెయిల్ కు గురి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో రైతులు అఖిలపక్ష నాయకులందరూ కలసి రేణిగుంట బేగంపేట వాగు నుండి అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. వాగు పక్కన ఉన్న వ్యవసాయ బావులు సైతం నీరు లేక ఎండిపోవడంతో, వంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదనతో తెలిపారు. కొందరు రైతులు మురికి నీటిని పంట పొలాలకు తరలించి పంటలను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. కొందరు దొంగల వల్లే రైతుల ప్రజలు నష్టపోతున్నట్లు, భవిష్యత్తులో మరిన్ని కష్టాలు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని అఖిలపక్ష నాయకులు వివరించారు. అక్రమ ఇసుక రవాణాపై గ్రామ కార్యదర్శులకు మండల ప్రత్యేక అధికారులకు పోలీసులకు రెవెన్యూ మైన్స్ అధికారులకు కూడా ఫిర్యాదులు చేసినట్లు చెప్పారు.

# మహిళా సమస్యల పరిష్కారానికి సఖి కేంద్రం ఎంతో దోహదపడుతుంది: సిడిపిఓ రేణుక

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) సఖి కేంద్రం II సూరారం తరుపున లూయిస్ బ్రెయిలీ భవనం కుత్బుల్లాపూర్ అంగన్వాడి మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సఖి టీం సభ్యులు సఖి సర్వీసెస్ గురించి వివరించారు. ముఖ్యంగా మహిళలకు ఎదురయ్యే శారీరక సమస్యలు, వరకట్నపు వేధింపులు, Domestic violence సమస్యల గురించి వివరిస్తూ, ఈ సమస్యలు ఉంటే మహిళ హెల్ప్ లైన్ నంబర్ 181 ని సంప్రదించాలని తెలిపారు. సఖి కేంద్రంలో మహిళలకు న్యాయ సహాయం, మెడికల్ అండ్ షెల్టర్, కౌన్సిలింగ్ సహాయం అందుతుందన్నారు. సఖి కరపత్రాలు పంపిణీ చేశారు. మహిళలకు సమన్యాయం చేయడమే సఖి ఆఫీస్ లో సంప్రదించాలని కోరారు. మహిళా సమస్యల పరిష్కారానికి సఖి కేంద్రం ఎంతో దోహదపడుతుందని కుత్బుల్లాపూర్ సిడిపిఓ రేణుక తెలిపారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ రేణుక, ఐసిడిఎస్ సూపర్వైజర్, మానసిక కౌన్సిలర్ భవానీ, కేసు వర్కర్ మనిషా, అంగన్వాడీ టీచర్లు 150 మంది మహిళలు పాల్గొన్నారు.



# సీఐఎస్ఎఫ్ పోలీస్ అవ్వలనుకుంటున్నారా ?

**నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ముదస్సర్ అలీ మార్చి 12 (ప్రజా కలం)**

సెంట్రల్ ఇండస్ట్రయల్ సెక్యూ రిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)... 1161 కానిస్టేబుల్/ ట్రేడ్స్ మెన్ పోస్టులను భర్తీచేయనుంది. తాత్కాలిక ప్రాతిపదికన ఎంపిక చేసినప్పటికీ శాశ్వత విధులకూ అవకాశం ఉంటుంది. మొత్తం ఉద్యోగాల్లో పురుషులకు 945, మహిళలకు 103, మాజీ సైనికోద్యోగులకు 113 కేటాయించారు. ఖాళీలు: కానిస్టేబుల్/ కుక్-493, కోబ్లర్-9, టైలర్ - 23, బార్బర్-199, వాషర్ మ్యాన్-262, స్వీపర్-152, పెయింటర్-2, కార్పెంటర్-9, ఎలక్ట్రిషియన్-4, మాలి- 4, వెల్డర్-1, ఛార్జ్ మెకానిక్-1, ఎంపీ అటెండెంట్-2 ఉన్నాయి. అర్హతలు: స్కిల్డ్ కేటగిరీకి చెందిన పోస్టులకు (బార్బర్, బూటేకర్/ కోబ్లర్, టైలర్, కుక్, కార్పెం టర్, మాలి, పెయింటర్, ఛార్జ్ మెకానిక్, వాషర్ మ్యాన్, వెల్డర్, ఎలక్ట్రిషియన్, మోటర్ పంప్ అటెండెంట్) మెట్రిక్యులేషన్/ తత్సమాన పరీక్ష పాసవ్వాలి. ఐఐటీ శిక్షణ పొందినవారికి ప్రాధాన్యమిస్తారు. అన్స్కిల్డ్ కేటగిరీకి చెందిన స్వీపర్ పోస్టుకు మెట్రిక్యులేషన్ పాసవ్వాలి. ఫిజికల్ స్టాండర్డ్స్: అన్రిజర్వ్డ్, ఎస్సీ, ఈడ బ్ల్యూఎస్, ఓబీసీ కేటగిరీలకు చెందిన పురుష అభ్య ర్థుల ఎత్తు 170 సెం. మీ. ఉండాలి.



ఛాతీ 80-853 సెం.మీ. (గాలి పీల్చినప్పుడు 5 సెం.మీ. పెరగాలి). ఎస్టీ పురుషుల ఎత్తు 162.5 సెం. మీ. ఛాతీ 76-81 సెం. మీ. (గాలి పీల్చినప్పుడు 5 సెం.మీ. పెరగాలి). మహిళలు: జనరల్ కేటగిరీకి చెందినవారు 157 సెం.మీ., ఎస్టీ మహిళలు 150 సెం.మీ. ఎత్తు ఉండాలి. పురుషులు, మహిళలు వయసు, ఎత్తులకు తగిన బరువు ఉండాలి. వయసు: 01.08.2025 నాటికి 23 సంవత్సరాలు మించకూడదు. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, మాజీ సైనికోద్యోగులకు మూడేళ్ల సడ లింపు ఉ

ప్రజా కలం ప్రత్యేకం..

ంటుంది. దరఖాస్తు ఫీజు: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మాజీ సైనికోద్యోగులకు ఫీజు లేదు. ఎంపిక ఫిజికల్ స్టాండర్డ్స్ టెస్ట్ (పీఎస్)/ ఫిజికల్ ఎఫిషి యెన్సీ టెస్ట్ (పీఈటీ)/ ధ్రువపత్రాల పరిశీలన, ట్రేడ్ టెస్ట్, రాత పరీక్ష, వైద్య పరీక్షల ఆధారంగా ఎంపిక చేస్తారు. రాత పరీక్షను ఏ విధానంలో నిర్వహించేదీ (ఓఎంఆర్/ సీబీటీ) తర్వాత తెలియజేస్తారు. ప్రశ్న పత్రం ఇంగ్లిష్, హిందీల్లో ఉంటుంది. రాత పరీక్షలో జనరల్ అభ్యర్థులు 35 శాతం, ఎస్సీ/ ఎస్టీ/ ఓబీసీలు 33 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి. రాత పరీక్ష/ స్కిల్ టెస్టో సాధించిన మార్కుల ఆధారంగా వైద్య పరీక్షకు ఎంపిక చేస్తారు. వేతన శ్రేణి: రూ. 21,700-69,100. ఒకరు ఒక్క దరఖాస్తు మాత్రమే పంపాలి. ఒకటికంటే ఎక్కువ పంపితే మొదటి దాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. విద్యార్హతలు, అనుభవాలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను పీఈటీ/ పీఎస్టీటీ, ధ్రువపత్రాల పరిశీలన, ట్రేడ్ టెస్ట్ సమయంలో తీసుకెళ్లాలి. లేకపోతే తదుపరి దశకు ఎంపిక చేయరు. పది శాతం ఖాళీలను మహిళా అభ్యర్థులతో భర్తీ చేయడానికి ప్రాధాన్యమిస్తారు. ఆన్లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 03.04.2025 వెబ్సైట్: https://cisfrectt.cisf.gov.in

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జిగా వెలిమినేటి సురేష్



వలిగొండ మార్చి 12 ప్రజాకలం:గత యువజన కాంగ్రెస్ ఎన్నికలలో మూడోసారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన వెలిమినేటి సురేష్ యువజన కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జిగా నియమించినట్లు యువజన కాంగ్రెస్ అఖిల భారత అధ్యక్షులు ఉదయభాను, ఆదేశాల మేరకు రాష్ట్ర ఇంచార్జ్ సురభి దివేది,సయ్యద్ ఖలీద్,రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డిలు నియామక పత్రాన్ని అందజేశారు.సురేష్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఇంచార్జి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి బూతు స్థాయిలో కార్యకర్తలను నాయకులను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వ చేపట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా వారధి లాగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేపించడంలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తానన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ పార్టీలో 15 సంవత్సరాల నుండి యువజన కాంగ్రెస్ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, నాయకునిగా,మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయిలో,పార్లమెంట్ స్థాయిల్లో, రాష్ట్రస్థాయిలో పలు పదవులలో పనిచేసిన అనుభవం,2023 శాసనసభ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం ఇన్చార్జిగా,2024 భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా పనిచేసి ఎన్నికల్లో కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు..

# ఘనంగా అంతర్జాతీయ రెడ్డి మహిళా దినోత్సవ వేడుకలు

## - సమాజంలో మహిళలకు తగు గౌరవం రావాలి
## - రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గీతారెడ్డి




**నాగోల్,మార్చి12(ప్రజాకలం):**

రెడ్డి జాగృతి తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నందికొండ గీతా రెడ్డి ఆధ్వర్యంలో, జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాల్ లో అంతర్జాతీయ రెడ్డి మహిళల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా సినీ నటుడు శివారెడ్డి, ముఖ్య అతిధిగా సునీతా మహేందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం సునితామహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని స్థానాల్లో ముందుండాలని కోరారు.

మహిళలకు సమాజంలో పురుషులతో సహా సమానత్వం రావాలని తెలిపారు. మహిళలు ప్రతి పనిలో ముందు ఉండాలని తెలిపారు . మహిళలు కూడా రాజకీయ రంగంలో చురుకుగా పాల్గొనాలని వివరించారు. సినీ నటుడు శివారెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో స్త్రీలకు ప్రత్యేకమైన గౌరవం ఇవ్వాలని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించొద్దని తెలిపారు. ప్రతి మహిళ మన కన్నతల్లి, అక్క చెల్లి తో సమానమని తెలిపారు.

తన 35 ఏళ్ల సినీ ప్రస్థానంలో ఏనాడు కూడా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించలేదని, మహిళలంటే తనకు అపారమైన గౌరవం ఉందని వివరించారు. మహిళా దినోత్సవానికి తనను ఆహ్వానించినందుకు గాను రెడ్డి జాగృతి వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గీతా రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో మహిళలకు తగు గౌరవం రావాలని అక్కడక్కడ మహిళలపై కొన్ని విషాద ఘటనలు జరుగుతున్న వాటిని రూపుమాపేందుకు కఠినమైన చట్టాలు తెవాలని కోరారు. మహిళలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కల్పించి ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరారు. మహిళలు ఓ ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి లాంటి గొప్ప వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు . అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని తెలిపారు. 23న ఎల్బీనగర్ సరూర్ నగర్ స్టేడియంలో జరిగే రెడ్ల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ బహిరంగ సభ లో వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహావీర్ ఇనిస్ట్యూట్ చైర్ పర్సన్ సాత్రెడ్డి. లక్ష్మి, పలు జిల్లాల రెడ్డి జాగృతి మహిళా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రెడ్డి జాగృతి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షుని సన్మానించిన మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం:12 మార్చ్ ( ప్రజా కలం ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన బైరి శంకర్ ముదిరాజ్ బుధవారం గజ్వేల్ నియోజకవర్గం లోని కుకునూరు పల్లి మండలానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా వారికి మండల బీజేపీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఘన స్వాగతం పలికి సన్మానం చేయడం జరిగింది. అనంతరం కుకునూరుపల్లిలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చేతుల మీదుగాబిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ కి, మండల బిజెపి అధ్యక్షులు సంపత్ రెడ్డికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు కుకునూరు పల్లి ముదిరాజ్ సంఘం నాయకులు సభ్యులు హిందూ సోదరులు పాల్గొనడం జరిగింది.

# మాదిగ విద్యార్థి నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డినీ రాజకీయంగా భూస్థాపితం చేస్తాం - ఎంఎస్ఎఫ్

## - ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో శాంతియుతంగా దీక్ష చేస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులను
## - అక్రమంగా అరెస్టు చేసి బొల్లారం పోలీస్ స్టేషన్ కి తరలించిన పోలీసులు



హైదరాబాద్,మార్చ్12 (ప్రజా కలం ప్రతినిధి)

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయ కుండా ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయకుండా వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్యక్షతన 2వ రోజు శాంతియు తంగా రిలే నిరాహారదీక్ష చేస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులను దీక్ష శిబిరానికి చేరుకొనిఓయూ పోలీసులు అరెస్టు చేసి బొల్లారం పోలీస్ స్టేషన్ కి తరలించారు.

ఈ సందర్భంగా మాదిగలను విద్యార్థి నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డినీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతే రాజకీయంగా భూస్థాపితం చేస్తుందని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగలు హెచ్చరించారు.

దశాబ్దాలుగా మాదిగ విద్యార్థి నిరుద్యోగులకు విద్యా ఉద్యోగ రంగాల్లో అన్యాయం జరుగుతున్నది కాబట్టే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం నడుస్తున్న విషయం తెలిసి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వార్థపర మాలల అడుగులకు మడుగులొత్తుతూ వర్గీకరణ అమలు చేయకుండా మాదిగ జాతి విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేసి పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్నరన్నారు.

ప్రకటించిన గ్రూప్ 1,గ్రూప్ 2 పరీక్ష ఫలితాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రకటించబోయే పరీక్ష ఫలితాలను నిలుపుదల చేయాలనీ లేకపోతే రాష్ట్రంలో జరగబోయే పరిణామాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు మాట్లాడుతూ హెచ్చరించారు. ఈ దీక్షలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు వీరపాకుల పరశురాము మాదిగ,ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపాల మహేష్ మాదిగ, మంద అనిల్ మాదిగ,కాసర్ల సైదులు మాదిగ,సిద్ధార్థ మాదిగ,నరేష్ మాదిగ,సతీష్,మాదిగ, విజయ్ మాదిగ, రవీందర్ మాదిగ,శ్రీకాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.


# స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి



## - పార్టీ కోసం పనిచేసే వారికి పదవులు
## - బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్

గజ్వేల్:12 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి నాయకులు, కార్యకర్తలకు పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. బుధవారం గజ్వేల్ లో పార్టీ సీనియర్ నాయకులు జశ్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిజెపిలో వర్గాలకు తావు లేదని అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. పార్టీలో ఆధిపత్య ధోరణి సహించేది లేదని పార్టీకి నాయకులు కార్యకర్తలు అందరూ సమానమేనన్నారు. కష్టించి పనిచేసే వారికే పార్టీలో పదవులు లభిస్తాయన్నారు. రాబోయే స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని, ప్రజలకు చేరువగా కేంద్ర పథకాలను తీసుకువెళ్తూ ప్రజల్లో మమేకం కావాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో జెమిలి ఎన్నికల జిల్లా కన్వీనర్ నలగామ శ్రీనివాస్, కో కన్వీనర్ వెంకటేష్, రాష్ట్ర నాయకులు ఎల్లు రామిరెడ్డి, సీనియర్ నాయకులు పేర్ల శ్రీనివాస్, ఉప్పల మధుసూదన్, కొనే రాజి రెడ్డి, మండల పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, అశోక్ గౌడ్, జిల్లా నాయకులు బండారు మహేష్, పెండ్యాల శ్రీనివాస్, మార్కంటి ఎగొండ, బారు అరవింద్, ఆయుల మహేందర్, రాజశేఖర్ రెడ్డి, బినమైన ప్రభాకర్, మహిళా మోర్చా నాయకులు భాగ్యలక్ష్మి, సుమతి, వినోద, మమత వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com